



# విజయభాను






విశాఖపట్నం, మంగళవారం 04-07-2023 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 47 సంచిక : 232 పేజీలు : 08 వెల : 1 రూపాయి


# క్వాలిటీ సర్టిఫికేషన్ తప్పనిసరిగా ఉండాలి

- సరుకుల పంపిణీపై మంచి ఎస్‌ఓపీ పాటించాలి
- బలమైన పర్యవేక్షణ చేయాలని అధికారులకు సీఎం ఆదేశం
- మహిళా, శిశు సంక్షేమ శాఖపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష సమావేశం



అత్యంత నాణ్యంగా ఉండాలని సీఎం ఆదేశం ఈ సరుకుల పంపిణీపై మంచి ఎస్‌ఓపీ పాటించాలని అధికారులకు ఆదేశం

క్వాలిటీ సర్టిఫికేషన్ తప్పనిసరిగా ఉండాలన్న సీఎం పంపిణీలో ఎలాంటి లోపాలు లేకుండా, అర్హులైన వారందరికీ అందేలా ఎస్‌ఓపీ పాటించాలని, దీనికి సంబంధించి అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకోవాలన్న సీఎం ఈ కార్యక్రమంపై బలమైన పర్యవేక్షణ చేయాలని అధికారులకు సీఎం ఆదేశం సీఎం ఆదేశాల మేరకు గ్రామంలో ఆరోగ్యం, పారిశుధ్యం, పౌష్టికాహార రోజుగా నెలలో రెండుసార్లు

తాడేపల్లి, (విజయభాను న్యూస్) : మహిళా, శిశు సంక్షేమ శాఖపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం సమీక్ష సమావేశం చేపట్టారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఈ సమావేశం నిర్వహించారు. మంత్రి ఉషశ్రీ చరణ్, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ సీఎస్ ఎం టి కృష్ణబాబు, మహిళాభివృద్ధి, శిశుసంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి జి జయలక్ష్మి, పాఠశాల విద్యాశాఖ (మౌలిక వసతుల కల్పన) కమిషనర్ కాటమనేని భాస్కర్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ ఎం విజయ సునీత, ఏపీ స్టేట్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీ అండ్ వీసీ జి వీరపాండ్యన్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ వైయస్సార్ సంపూర్ణ పోషణ, వైయస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ కింద ఇచ్చే టేక్ హెూం రేషన్ సరుకులన్నీ పాటించేలా చర్యలు తీసుకున్నామన్న అధికారులు ప్రతి నెల మొదటి, మూడవ శుక్రవారాల్లో ఈ కార్యక్రమాలు జరగాలన్న సీఎం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంతో దీన్ని అనుసంధానం చేయాలన్న సీఎం పిల్లల ఎదుగుదల, టీకాలు, పౌష్టికాహారం, చక్కటి ఆరోగ్యపు అలవాట్లు తదితర వాటిపై ఈ కార్యక్రమం ద్వారా పర్యవేక్షణ చేయాలన్న సీఎం ఇందులో భాగంగా చికిత్సకు అవసరమైన వారిని రిఫరెల్ చేసే కార్యక్రమాన్ని చేపట్టాలన్న సీఎం. ఫ్యామిలీ డాక్టర్‌తో పాటు అంగన్‌వాడీల సూపర్‌వైజర్ కూడా ఉండి.. ఈ కార్యక్రమాల్లో పాలుపంచు కోవాలన్న సీఎం గతంలో ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు పిల్లల ఎదుగలను పర్యవేక్షించేందుకు స్టాడీ మీటర్, ఇన్‌ఫాంటో మీటర్, సాల్టర్ స్కేల్, బరువును తూచే యంత్రాలన్నింటినీ కూడా త్వరలోనే ఏర్పాటు


తరువాయి 2లో..


# జులై 13న చంద్రయాన్ 3 ప్రయోగం..

## ఇస్రో చీఫ్ అధికారిక ప్రకటన



దిల్లీ: జాబిల్లిపై అన్వేషణకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోన్న చంద్రయాన్-3 ప్రయోగానికి ముహూర్తం ఖరారయ్యింది. జులై 13న ఈ ప్రయోగం చేపట్టనున్నట్లు ఇస్రో ఛైర్మన్ ఎస్. సోమనాథ్ సోమవారం అధికారికంగా వెల్లడించారు. ప్రయోగ లాంఛ్ విండో జులై 19వ తేదీ వరకు ఉందని తెలిపారు. చంద్రయాన్-3 ప్రయోగ తేదీపై ఇటీవల అనధికారిక వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అప్పట్లో వాటిపై స్పందించిన సోమ్‌నాథ్.. తేదీని ఇంకా నిర్ణయించలేదని తెలిపారు. తాజాగా దీనిపై దిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన.. “ఈసారి చంద్రుడి ఉపరితలంపై సాఫ్ట్‌లాండింగ్‌లో విజయవంతమవుతామని విశ్వాసంగా ఉన్నాం. జులై 13-19 వరకు లాంఛ్ విండో అందుబాటులో ఉంది. తొలి రోజే ప్రయోగం చేపట్టాలని భావిస్తున్నాం” అని వెల్లడించారు.

చంద్రయాన్‌సిరీస్‌లో ఇది మూడో ప్రయోగం. జీఎస్‌ఎల్‌వీ ఎం-3 భారీ వాహకనౌక ద్వారా ఈ ప్రయోగం చేపట్టనున్నారు. ప్రస్తుతం ఈ ప్రయోగ పనులు చివరి దశకు చేరుకున్నాయి. చంద్రుడి ఉపరితలంపై సాఫ్ట్ ల్యాండింగ్ అయ్యేలా దీన్ని చేపట్టనున్నారు. ల్యాండర్-రోవర్ కాంబినేషన్తో దీన్ని ప్రయోగించనున్నారు. ఇప్పటికే చంద్రయాన్ 2లో ప్రయోగించిన ఆర్బిటర్


తరువాయి 2లో..


## ప్రతీ పార్టీ లెక్క చెప్పాల్సిందే..

### ఎన్నికల సంఘం కొత్త ఆన్‌లైన్ పోర్టల్




న్యూఢిల్లీ: కొత్త ఆన్‌లైన్ పోర్టల్‌ను సోమవారం ప్రారంభించింది కేంద్ర ఎన్నికల సంఘం. ఇకపై ఈ పోర్టల్‌లోనే రాజకీయ పార్టీలు తమ ఆర్థిక వివరాలను వెల్లడించాల్సి ఉంటుంది. ఆర్థిక వివరాలతో పాటు ఎన్నికలకు సంబంధించి ఖర్చులు, పార్టీకి వచ్చిన విరాళాలు తదితర వివరాలను ఈ పోర్టల్ ద్వారా అందించవచ్చు. దేశంలో ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించే లక్ష్యంతో ఈ పోర్టల్‌ను తీసుకొచ్చినట్లు కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. . అక్రమ నిధులను అరికట్టడం, రాజకీయ పార్టీల నిధులు, ఖర్చుల్లో పారదర్శకత, జవాబుదారీతనాన్ని మరింత బలోపేతం చేసే లక్ష్యం పోర్టల్‌ను తీసుకువచ్చినట్లు


తరువాయి 2లో..


## చిత్తూరు డెయిరీని అమూల్‌కి ఇచ్చేయడం దారుణం..

### సీఎస్‌కు అచ్చెన్నాయుడు లేఖ



చిత్తూరు (విజయభాను న్యూస్) : చిత్తూరు డెయిరీని అమూల్ కంపెనీకి ఇచ్చేయడం దారుణమని ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. ఈ మేరకు సోమవారం సీఎస్ జవహర్ రెడ్డికి అచ్చెన్నాయుడు లేఖ రాశారు. చిత్తూరు డెయిరీని అమూల్ కంపెనీకి దారాదత్తం చేయడం సరికాదని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) జవహర్ రెడ్డికి


తరువాయి 2లో..


## ఆర్థిక అక్షరాస్యతపై

# అవగాహన కలిగి ఉండాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున



విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** : విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున అన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జీ-20 లో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యతపై క్విజ్ పోటీలలో జిల్లా స్థాయి పోటీలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రదానోత్సవం చేశారు. జూన్ నెల 28వ తేదీన క్వీన్స్ మేరీ బాలికల హై స్కూల్ నందు నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొందిన మూడు స్కూళ్లకు చెందిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందిన వారికి సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో సర్టిఫికెట్స్ అందజేశారు.

ఈ క్విజ్ పోటీలలో జిల్లా పరిషత్ హై స్కూల్ చిట్టివలస చెందిన జి. ప్రవీణ్ కుమార్ , జే. వెంకట కీర్తన లకు మొదటి స్థానం, రూ.10,000 /- బహుమతి , జిల్లా పరిషత్ హై స్కూల్, నరవ స్కూలుకు చెందిన వి. అనిల్ గౌతమ్, జి. సౌజన్య లకు ద్వితీయ బహుమతి, రూ.7500/-, జిల్లా పరిషత్ హై స్కూల్, అగనంపూడి కి చెందిన వి సాహితీ, జే. జస్వంత్ లకు


తరువాయి 2లో..


## స్థాయీ సంఘం ఎన్నికలకు నోటిఫికేషన్ జరీ




విశాఖపట్నం, **విజయభాను న్యూస్)** : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయీ సంఘం ఎన్నికలకు నోటిఫికేషన్ జరీ చేయడమైనదని జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుత స్థాయీ సంఘం కాలపరిమితి తేది 26.07.2023 తో ముగుస్తుందని, తదుపరి స్థాయీ సంఘ సభ్యులను ఎన్ను కొనుటకు తేది 03.07.2023న ఎన్నికల నోటీసు జారీ చేయడమైనదని తెలిపారు. స్థాయీ సంఘం సభ్యుల ఎన్నిక ప్రక్రియ, నియమావాళికి సంబంధించి తేది 03.07.2023 నుండి తేది 11.07.2023 వరకు ప్రతి రోజు ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 03.00 గంటల వరకు జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని అదనపు కమీషనర్ (ఫైనాన్సు) కార్యాలయం నందు నామినేషన్లు స్వీకరించబడునని, నామినేషన్ పత్రములు కార్యాలయం పని


తరువాయి 2లో..


## హిందువుల స్థలాలు లీజుకిస్తే ఊరుకోం

విజయవాడ: ప్రభుత్వం హిందువుల స్థలాలు ఆక్రమించుకుంటుందని ఏపీ బీజేపీ అధ్యక్షులు సోము వీర్రాజు ఆరోపించారు. ఆయన మీడియాతో మాట్లాడారు. “మతమార్పిడులు చేయడానికి స్థలాలు లీజ్‌కి ఇస్తున్నారు. హిందుత్వ వ్యతిరేక ధోరణిని వ్యతిరేకిస్తున్నాం. అవధూత ట్రస్ట్ స్థలంలో బ్రిటీష్ వారి కాలంలో నేచురల్ వైద్యం జరిగింది. ప్రస్తుతం దేవాదాయ శాఖ ఆధీనంలో అవధూత ట్రస్ట్ స్థలం ఉంది. దీన్ని లీజుకు ఇచ్చే ఆలోచనలో దేవాదాయ శాఖ ఉంది. ఏపీలో ఆయుర్వేద కళాశాల లేదు.. యునాని ఊసే లేదు. కేంద్రం సిద్ధ ఆస్పత్రిని తిరుపతిలో.. ఆయుర్వేద ఆస్పత్రిని విశాఖలో.. 100 బెడ్ల ఆస్పత్రి గన్నవరంలో ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. ఈ స్థలాలను లీజుకు ఇవ్వడాన్ని బీజేపీ వ్యతిరేకిస్తోంది. ప్రభుత్వమే ఇక్కడ నేచర్ క్యూర్ ఆస్పత్రిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.” అని సోము వీర్రాజు తెలిపారు.




# భక్తి శ్రద్ధలతో గురు పౌర్ణమి



మధురవాడ (విజయభాను న్యూస్) : గురు పౌర్ణమి సందర్భంగా మధురవాడ పరిసర ప్రాంతాల్లో సోమవారం షిరిడి సాయిబాబా ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. ఈ సందర్భముగా మహావిశాఖ 5,7వార్డుల పరిధి స్వతంత్రనగర్ లోని షిర్డీసాయి ఆలయంలో ప్రధాన అర్చకులు అధికార్ల కాళిదాసు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం 5 గంటలకు కాకడ హారతి అనంతరం 6:30 గంటలకు స్వామి వారి విశేష పంచామృతాభిషేకం 108పాల ప్యాకెట్ తో బాబా మూలా విరాటకు అభిషేకం భక్తులచే ఘనంగా నిర్వహించారు. అనంతరం భారీ అన్నసంతర్పణ నిర్వహించారు. ఈకార్యక్రమంలో 7వ వార్డు కార్పొరేటర్ పిళ్లా మంగమ్మ, వెంకట్రావు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ పిళ్లా మంగమ్మ మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. స్థానిక ముఖ్య నాయకులు టీడీపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు,5,7వ వార్డుల వైసీపీ అధ్యక్షులు పోతిన హనుమంతరావు, పోతిన శ్రీనివాసరావు, అల్లాడ లింగేశ్వరరావు,భాగధి లక్ష్మణరావు,వాండ్రాశి అప్పలరాజు, టీడీపీ నాయకులు నాగోతి సత్యనారాయణ(జపాన్), జగదభి రామ కన్స్ట్రక్షన్స్ అధినేత నక్కాశ్రీధర్, కనకదుర్గ ఈవెంట్స్ & సప్లయర్స్ కోర్రయిసురేష్,ఆలయ కమిటీ అధ్యక్షులు ఉగ్గిననాగరాజు, కార్యదర్శి లోలుగురమేష్ నాయుడు.గౌరవ అధ్యక్షులు పొలిమాటి సునీల్ కుమార్,కోశాధికారి జీలకర్ర గణేష్.ఉపాధ్యక్షులు కరకాని ఈశ్వరరావు.ఉప కార్యదర్శి మోడి శివ.ఉపకోశాధికారి దత్తిహరి.కమిటీ సభ్యులు కెల్లా చిన్న.ప్రశాంత్.మణికంఠ తదితరులు పాల్గొన్నారు. 6 వ వార్డు పీఎం పాలెం చివరి బస్టాప్ వద్ద ఉన్న షిరిడి పద్మ సాయి ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేకువజాము నుంచే భక్తులు షిరిడి పద్మ సాయి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో ఆలయం కిటకిటలాడింది. కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు గురు సేవలో తరించారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో గురు పౌర్ణమి మహోత్సవాలు ఘనంగా జరిగాయని, ముందుగా బాబా విగ్రహానికి పాలాభిషేకము, పంచామృత అభిషేకం లు జరిపించామని, అనంతరం సహస్ర నామార్చన, అన్నాఅభిషేకము, మధ్యాహ్న హారతి లాంటి ప్రత్యేక పూజలు నిర్వహించామి తెలిపారు. సుమారు 2000 మందికి ఆలయం వద్ద భక్తులకు అన్న సమారాధన ఏర్పాటు చేసారు ఆలయ కమిటీ సభ్యులు ఈ.ఎన్.ఎస్ చందర్రావు, పిన్నింటి రాంబాబు, నారాయణరావు, గొల్లంగి ఆనందబాబు, సర్వ దేవుళ్ళు, పాపారావు, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే లక్ష్మివాని పాలెం లో గల సాయినాధుని ఆలయంలో నిర్వహించిన కార్యక్రంలో భీమిలి ఎమ్మెల్యే అవంతి హాజరై ప్రేత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పోతిన మురళి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సహకారంతో సుమారు 3000 మందికి అన్నసంతర్పణ నిర్వహించారు, కార్యక్రమంలో పోతిన రాము, వాండ్రసి సన్యాసిరావు, బంక ఎల్లారావు, పోతిన ప్రసాద్, పోతిన ఎల్లాజీ తదితరులు పాల్గున్నారు. భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారని పేర్కొన్నారు.



# జర్నలిస్టుల కుటుంబాలకు అండగా ఉందాము

## 20 వేలు ఆర్థిక సహాయం అందించిన గంట్ల శ్రీనుబాబు



డాబాగార్డెన్స్(విజయభాను న్యూస్) : సమాజాభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న జర్నలిస్టుల కుటుంబాలకు అందరూ అండగా ఉండాలని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుడు గంట్ల శ్రీనుబాబు కోరారు. సోమవారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో శ్రీనుబాబు తన సొంత నిధులతో పలువురు జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ సుదీర్ఘకాలం సేవలందించిన వీడియో జర్నలిస్టు శివప్రసాద్ కుటుంబానికి రూ.10వేలు అందజేశామన్నారు. ప్రస్తుతం శివప్రసాద్ గోవా సమీపంలో వైద్యం పొందు తున్నాడన్నారు. దీంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గుర్తించి తన పరిధి మేరకు సాయం అందించామన్నారు. భవిష్యత్తులో కూడా శివప్రసాద్ కుటుంబాన్ని ఆదుకుం టానని చెప్పారు. మరో సీనియర్ సినీ జర్నలిస్టు బాబూదేవ్‌కు రూ.5000, జగదాంబ ప్రాంతానికి చెందిన మరో సీనియర్ జర్నలిస్టుకు రూ.5000 ఆర్థిక సహాయం శ్రీను బాబు అందజేశారు.వేపగుంట ప్రాంతానికి చెందిన మరో జర్నలిస్టు రాజశేఖర్ కు త్వరలో చేయూత అందిస్తామన్నారు. తనకు పదవులతో సంబంధం లేదని, తన పరిధి మేరకు సాయం అందించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు శ్రీను బాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శివప్రసాద్ భార్య వి.అన్నపూర్ణ, జర్నలిస్టు బాబుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## స్మశానవాటికలో మౌలికవసతులు ఏర్పాటు చెయ్యండి



మధురవాడ (విజయభాను న్యూస్) : రేవాళ్ళపాలెం స్మశానవాటికలో మౌలికవసతులు ఏర్పాటు చెయ్యాలని స్థానిక వైసీపీ నాయకుడు పిళ్ళా రమణ సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో వినతి పత్రాన్ని అందించారు. మహా విశాఖ 6 వ వార్డు పరిధి లో గల

రెవెళ్లపాలెం గ్రామంలో ఉన్నటువంటి స్మశానవాటికలో బోరు తో పాటు ఇతర మౌలికవసతులు ఏర్పాటు చెయ్యాలని అలాగే సమీపంలో ఉన్న అపార్ట్మెంట్లోనుంచి మురికి నీరు స్మశానవాటికలో వస్తుందని దానిని అరికట్టేలా కాలువలు నిర్మించాలని జోనల్ కమీషనర్ కనకమహాలక్ష్మి కి వినతి పత్రం అందించారు. దీనిపై జెడ్సి పరిశీలించి తగు చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

# గాంధీ సెంటర్ డైరెక్టర్‌గా సీతామాణిక్యం




ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** ఆంధ్రవిశ్వవిద్యాలయం గాంధీ సెంటర్ డైరెక్టర్‌గా డాక్టర్ కె.సీతామాణిక్యం నియమితులయ్యారు. సోమవారం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ నుంచి నియామక ఉత్తర్వులను స్వీకరించారు. గాంధీ ఆలోచనలు మరింత విస్తృతంగా ప్రచారం చేస్తూ, విద్యార్థులను భాగస్వాములను చేస్తూ కార్యక్రమాలను నిర్వహించాలని వీసీ ప్రసాద రెడ్డి సూచించారు. కార్యక్రమంలో గాంధీ అధ్యయన కేంద్రం పూర్వ సంచాలకులు ఆచార్య చల్లా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో టాయిలెట్స్ ప్రారంభం



ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆంగ్ల మాధ్యమం పాఠశాలలో లారస్ ల్యాబ్స్ సహకారంతో నూతనంగా నిర్మించిన టాయిలెట్స్ బ్లాక్‌ని విద్యార్థులతో కలసి ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్‌లు ప్రారంభించారు.

విద్యార్థులకు ఉపయుక్తంగా వీటిని నిర్మించి అందించిన లారస్ ల్యాబ్స్ డైరెక్టర్ చేవ సత్యనారాయణకు వర్సిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# క్వాలిటీ సర్టిఫికేషన్ తప్పనిసరిగా ఉండాలి

చేస్తున్నామని తెలిపిన అధికారులు. పీపీ-1, పీపీ-2 తరగతుల విద్యార్థులకు ఇచ్చే పాఠ్యప్రణాళికపైనా కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్న సీఎం ఇంగ్లిషు భాషపై పునాదులు పిల్లలకు అదే దశలో ఏర్పాటు కావాలన్న సీఎం పదాలు పలికేతీరు, ఫొనిటెక్స్ తదితర అంశాలపై శ్రద్ధపెట్టాలన్న సీఎం పిల్లలు త్వరగా నేర్చుకునే వయసు కాబట్టి వారికి అత్యుత్తమ బోధన అందించాలన్న సీఎం అంగన్‌వాడీ టీచర్ల డివైజ్‌లో స్పోకెన్ ఇంగ్లిషుకు సంబంధించి పాఠ్యాంశాలను లోడ్ చేయడం ద్వారా వివిధ పదాలను ఎలా ఉచ్ఛరించాలన్న దానిపై తగిన శిక్షణ పిల్లలకు ఇచ్చినట్టు అవుతుందన్న సీఎం దీనిపై మంచి ఆలోచనలు చేసి.. వాటిని కార్యరూపంలోకి తీసుకురావాలన్న సీఎం తద్వారా ఇప్పుడున్న బోధనా పద్ధతులను మరింత బలోపేతం చేయాలన్న సీఎం అంగన్వాడీల్లోని 3-6 ఏళ్ల వయస్సున్న పిల్లలకు 19 వస్తువులతో కిట్లు ఇస్తున్నామన్న అధికారులు. ఈనెలాఖరు కల్లా ఈ పంపిణీ పూర్తవుతుందన్న అధికారులు, అంగన్‌వాడీ సెంటర్లలో నాడు నేడు పనులపైనా సీఎం సమీక్ష.

గతంలో సీఎం ఇచ్చిన ఆదేశాలమేరకు అంగన్‌వాడీల్లో నాడు%--%నేడు పనులపై ముందుకెళు తున్నామన్న సచివాలయల్లోని సిబ్బంది ప్రతి అంగన్‌వాడీ సెంటర్‌ను పరిశీలించి ఎక్కడెక్కడ మరమ్మతులు చేయాలన్న దానిపై పూర్తిగా వివరాలు సేకరించారని తెలిపిన అధికారులు. తరగతి గదులు, టాయిలెట్లు, రక్షిత తాగునీరు, ఫర్నిచర్ ఇలా అన్నిరకాలుగా కనీస సదుపాయాలతో అంగన్‌వాడీలను అభివృద్ధి చేయాలన్న సీఎం

నాడు-నేడు ఫేజ-2లో భాగంగానే ఈ పనులను పూర్తిచేయాలన్న సీఎం

ఆగస్టు 15 కల్లా ఈ పనులు ప్రారంభం కావాలని, ఫేజ్-2 కార్యక్రమంలో భాగంగా స్కూళ్లలో చేపడుతున్న పనులతో పాటు ఇవి పూర్తి కావాలన్న సీఎం

బాల్య వివాహాల నిరోధంలో కళ్యాణమస్తు, షాదీతోఫా, అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెనలు కీలక పాత్ర పోషిస్తాయన్న, ఈ పథకాలు పొందాలంటే వధూవరులు తప్పనిసరిగా టెన్త్ చదవాలన్న నిబంధన కూడా పెట్టామన్న సీఎం ఒక్కసారి టెన్త్ చదివాక తర్వాత ఇంటర్మీడియట్‌కు అమ్మ ఒడి, ఆపై చదువులకు విద్యాదీవెన, వసతి దీవెన అమలవుతున్నాయన్న సీఎం దీనివల్ల బాగా చదువుకునేలా ఈ పథకాలు తగిన ప్రోత్సాహాన్ని కలిగిస్తాయన్న సీఎం కళ్యాణమస్తు, షాదీ తోఫా, అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెన కార్యక్రమాలు, విద్యారంగంలో, బాల్య వివాహాలను అడ్డుకట్టవేడయంలో ఎంత కీలకమనే విషయంపై చైతన్యం కలిగించాలన్న సీఎం మండలానికి ఒక జూనియర్ కళాశాల అమ్మాయిల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నామన్న అధికారులు. టెన్త్ తర్వాత చదువులు ఆపేయాల్సిన పరిస్థితి రాకుండా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఈ ప్రత్యేక జూనియర్ కళాశాలలు బాగా తోడ్పడతాయన్న సీఎం. చిల్డ్రన్ హోమ్స్‌లో సిబ్బంది కొరత లేకుండా చూడాలన్న సీఎం ఈ హోమ్స్ నిర్వహణలో సిబ్బందికి తర్ఫీదు ఇవ్వాలన్న సీఎం చిల్డ్రన్ హోమ్స్‌లో పిల్లలకు మంచి శిక్షణ, బోధనాంశాలు ఉండేలా చూడాలన్న సీఎం ఈ హోమ్స్‌లో పరిస్థితులు మెరుగుపడలా చూడాలన్న సీఎం

## ప్రతీ పార్టీ లెక్క చెప్పాల్సిందే..

చెప్పింది.తమ ఆర్థిక నివేదికను ఆన్‌లైన్‌లో ఇవ్వకూడదని భావిస్తే.. అందుకు గల కారణాలను రాతపూర్వకంగా తెలియజేయాలని, ఆన్‌లైన్‌లో సమర్పించకపోతే నిర్దేశించిన ఫార్మాట్‌లో సీడీలు, పెన్‌డ్రైవ్‌లు, హార్డ్ కాపీ ఫార్మాట్‌లో నివేదికను అందజేయాలని స్పష్టం చేసింది. ఆన్‌లైన్‌లో ఆర్థిక నివేదికలను దాఖలు చేయనందుకు పార్టీ పంపిన సమర్ధన లేఖతో పాటు అలాంటి అన్ని నివేదికలను ఆన్‌లైన్‌లో ప్రచురిస్తుందని ఈసీ పేర్కొంది.

## జులై 13న చంద్రయాన్ 3 ప్రయోగం..

చంద్రుడి చుట్టూ కక్ష్యలో తిరుగుతోంది. అదే ఆర్బిటర్‌ను చంద్రయాన్ 3కి వినియోగించు కోనున్నారు. ఇప్పటివరకు అమెరికా రష్యా చైనా దేశాలు చంద్రుడి ఉపరితలంపై విజయవంతంగా తమ వాహకనౌకలను ల్యాండ్ చేయగలిగాయి. ఈ మైలురాయిని సాధించిన నాలుగో దేశంగా అవతరించాలని భారత్ ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగానే.. చంద్రుడి దక్షిణ ధ్రువాన్ని ఆవిష్కరించడమే లక్ష్యంగా 2019లో చంద్రయాన్-2 ప్రయోగాన్ని చేపట్టింది. అయితే చంద్రుడి ఉపరితలంపై సాఫ్ట్‌ల్యాండింగ్ సమయంలో విఫలమైంది. అయినప్పటికీ ఎనిమిది సాంకేతిక పరికరాలతో కూడిన ఆర్బిటర్ మాత్రం ఇంకా కక్ష్యలో విజయవంతంగా తిరుగుతోంది. ఇక, అంతకుముందు.. 2008లో చంద్రయాన్-1 (ల్యాండర్ లేకుండా ఆర్బిటర్, ఇంపాక్టర్‌తో జరిపిన ప్రయత్నం)ను చేపట్టింది. అది విజయవతంగా జాబిల్లి ఉపరితలంపై నీటి జాడలను గుర్తించింది. అయితే, అది రెండేళ్ల పాటు పనిచేసే విధంగా రూపొందించినప్పటికీ.. దాదాపు ఏడాదిలోనే దాంతో సంబంధాలు తెగిపోయాయి. చంద్రుడి చుట్టూ తిరుగుతూ మొత్తం 312 రోజులు సేవలు అందించిన తర్వాత.. ఆ మిషన్ ముగిసినట్లు ఆగస్టు 2009లో ఇస్రో ప్రకటించింది.

తాజాగా చేపడుతోన్న చంద్రయాన్ 3 ఈ మిషన్ విజయవంతమైతే మాత్రం భారత అంతరిక్ష పరిశోధనలో కీలక అడుగుపడినట్లే.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలి

తృతీయ బహుమతిగా రూ.5000/- ప్రైజ్ మనీ మరియు సర్టిఫికెట్ అందించినట్లు తెలిపారు. ఈనెల 14వ తేదీన విశాఖ జిల్లాలో జరుగనున్న రాష్ట్రస్థాయి అర్ బి ఐ ఆర్థిక అక్షరాస్యత క్విజ్ కాంపిటేషన్ కు జిల్లా నుండి మొదటి స్థానం సంపాదించిన జిల్లా పరిషత్ హై స్కూల్ చిట్టివలస విద్యార్థిని, విద్యార్థులు పాల్గొంటారని అన్నారు. అందరికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ ఎల్డీఎం శర్మ , ఎన్ మధుసూదన్ రావు కౌన్సిలర్, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు డెయిరీని అమూల్‌కి ఇచ్చేయడం దారుణం..

అచ్చెన్నాయుడు లేఖ రాశారు. చిత్తూరు డెయిరీని అమూల్‌కు అప్పగించడమంటే తెలుగు వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే అవుతుందన్నారు. ఇక్కడి ప్రజల సంపద, సహకార డైయిరీల రూ. వేల కోట్ల విలువైన ఆస్తులను అమూల్‌కు కట్టబెడతారా అని ప్రశ్నించారు. దశాబ్దాల కాలం నుంచి ఉన్న సహకార వ్యవస్థను మూసివేసేలా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయని అచ్చెన్నాయుడు తప్పుబట్టారు. అధికారంలోకి వచ్చిన తర్వాత సహకార డెయిరీలతో పాటు మూతపడ్డ చిత్తూరు డెయిరీని పునరుద్ధరిస్తామని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు హామీ ఇచ్చి.. ముఖ్యమంత్రి కాగానే మాట మార్చారని లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని సహకార వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని అచ్చెన్నాయుడు విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సహకార డెయిరీలను బలహీనపరిచేలా గుజరాత్ రాష్ట్రానికి చెందిన అమూల్ సంస్థను ఏపీకి తీసుకొచ్చారని మండిపడ్డారు. ఇప్పుడు చిత్తూరు డెయిరీ పునరుద్ధరణ పేరుతో అమూల్‌కు కట్టబెడుతుండటం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ నిర్ణయాలతో పాడి రైతులకు ద్రోహం చేస్తున్నారని.. ఇప్పటికే మౌలిక వసతులు, ఇతర సహకార డెయిరీల ఆస్తులు కలిపి రూ. 6 వేల కోట్ల ప్రజా సంపదను అమూల్‌కు దోచి పెడుతున్నారని ఆరోపించారు.

చిత్తూరు డెయిరీని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి.. అమూల్‌కు ఏడాదికి కోటి రూపాయిల లీజుపై 99 ఏళ్లకు అప్పగించారని.. చిత్తూరు డెయిరీకి చెందిన రూ. 650 కోట్ల ఆస్తులను సైతం కట్టబెట్టారని అచ్చెన్నాయుడు విమర్శించారు. చిత్తూరు నగరంలో కలెక్టరేట్ సమీపాన ప్రధాన రహదారిపై ఉన్న 33 ఎకరాలతో పాటు వి.కోట, మదనపల్లె, పీలేరు, శ్రీకాళహస్తి, పిచ్చాటూరులో చిల్లింగ్ సెంటర్లు కూడా అప్పజెప్పారని తప్పుబట్టారు. జర్మనీ, జపాన్ వంటి దేశాల నుంచి తెప్పించిన సామగ్రి విలువ సుమారు రూ. 30 కోట్లు పైనే ఉంటుందని.. ఈ సంపదనంతా సీఎం జగన్.. అమూల్‌కు అప్పనంగా ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరికి చిత్తూరు డెయిరీ వ్యవస్థాపకుడి విగ్రహం సైతం కూలగొట్టడం ప్రభుత్వ టెర్రరిజానికి నిదర్శనం కాదా అని దుయ్యబట్టారు. స్థానికంగా ఉండే డెయిరీలను కాదని ఎక్కడో గుజరాత్‌కు చెందిన అమూల్‌ను తీసుకురావడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు.

## స్థాయీ సంఘం ఎన్నికలకు నోటిఫికేషన్ జారి

వేళలలో కార్యదర్శి విభాగం నుండి పొందవచ్చని తెలిపారు. తేది 11.07.2023 సాయంత్రం 5.00 గంటలకు మొత్తం అందిన నామినేషన్లు జాబితాను ప్రచురించబడునని, తేది 12.07.2023 ఉదయం 11.00 గంటల నుండి నామినేషన్ల స్క్రూటినీ జరుగునని, అదే రోజున అర్హత గల నామినేషన్ల జాబితాను ప్రకటిస్తామని తెలిపారు. తేది 15.07.2023 మధ్యాహ్నం 03.00 గంటల వరకు నామినేషన్లు ఉపసంహరణకు తుది గడువని, అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్దులను ప్రకటిస్తామన్నారు. తేది 19.07.2023 ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 02.00 గంటల వరకు జివిఎంసి ప్రధాన కార్యాలయం నందు సమావేశ మందిరం నందు ఎన్నికలు జరుగుతాయని, అదే రోజు 02.00 గంటల నుండి ఓట్లు లెక్కింపు జరిపి తుది ఫలితాలు వెళ్ళడి చేస్తామని తెలిపారు.

# విజయభాను సంపాదకీయం


## సేద్యంపై సమ్మెట !

ఎరువుల విధానం, చెరకు ధర విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు సేద్యానికి సమ్మెట పోటుగా ఉన్నాయి. రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రీయ ఎరువుల (బయో ఫెర్టిలైజర్స్) వైపు మళ్లించడమే లక్ష్యంగా కేంద్ర మంత్రివర్గం బుధవారంనాటి సమావేశంలో కొత్త విధానానికి ఆమోదముద్ర వేసింది. రసాయనిక ఎరువుల వాడకానికి బదులు సేంద్రీయ ఎరువులను వాడడం వల్ల శ్రీలంకలో ఆహార ధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పడిపోయి తీవ్ర ఆహార సంక్షోభంలో ఎలా చిక్కుకున్నదీ జగమెరిగినదే! విఫలమైన ఆ విధానాన్నే మోడీ ప్రభుత్వం దేశంలో అమలు చేయడానికి ఆతృత ప్రదర్శించడం ప్రమాదకరం. భూమాతను రసాయనిక కాలుష్యం బారి నుండి కాపాడవచ్చని, పంటల్లో పోషక విలువలు పెరుగుతాయని సర్కారు సెలవిస్తోంది కానీ ఆహార భద్రతకు ఏర్పడే ముప్పును గమనించడం లేదు. పాలకుల అసలు లక్ష్యం ఎరువుల సబ్సిడీని తగ్గించుకోవాలన్నదే! రైతుల కోసం మూడేళ్లలో రూ.3,70,128 కోట్లతో ప్రత్యేక ప్యాకేజీని ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సిసిఇఎ) ఆమోదించిందని మంత్రులు ప్రకటించారు. భారీగా చెప్పిన ఈ మొత్తంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఖర్చు చేసిన మొత్తాన్ని కూడా కలిపి చెప్పారంటే రైతాంగాన్ని, దేశ ప్రజలను సర్కారు ఎంతలా బురిడీ కొట్టిస్తోందో విదితమవుతోంది. కేంద్ర ప్రభుత్వం టన్ను చెరకుకు ఫెయిర్ రెమ్యూనరేటివ్ ప్రైస్ (ఎఫ్ఆర్పి) కేవలం రూ.3150 గా ప్రకటించడం చెరకు రైతుకు మళ్లీ మొండిచెయ్యి చూపడమే. చెరకు పంటకు అవసరమైన అన్ని ఇన్‌పుట్స్ ధరలు పెరిగిన నేపథ్యంలో ఈ ఏడాది టన్నుకు రూ.100 మాత్రమే పెంచడం రైతులను వంచించడమే! దేశవ్యాప్తంగా ఐదు కోట్ల మంది చెరకు రైతులు, మరింతమంది వ్యవసాయ కార్మికులు, కౌలుదార్లు ఈ నిర్ణయంవల్ల తీవ్రంగా నష్టపోతారు. బేసిక్ రికవరీ రేటు 10.25 శాతంగా నిర్ణయించడమూ దారుణం. సరళీకరణ విధానాలు రాకముందు కనీస రికవరీ శాతం 8.5 శాతంగా ఉన్నదాన్ని తొలుత 9.5 శాతానికి, 2018-19లో 10 శాతానికి, గత ఏడాది 10.25 శాతానికీ పెంచారు. కనీస రికవరీని పెంచడం ద్వారా కూడా రైతుకు చెల్లించవలసిన సొమ్ముకు కోత పడుతోంది. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం పంట ఉత్పత్తికి అయ్యే మొత్తం ఖర్చు (సి2) కు మరో 50 శాతం అదనంగా వచ్చే విధంగా మద్దతు ధరల్ని ప్రకటిస్తామని చెప్పిన బిజెపి చెరకు రైతును నిలువునా మోసగించింది. మరోవైపున చక్కెర పరిశ్రమాధిపతులకు మాత్రం ప్రోత్సాహకాల పేరిట సర్కారు ఖజానాను దోచిపెడుతోంది. ఆధునీకరణకు వడ్డీ లేని రుణం మొదలు ఇథనాల్ తయారీ అమ్మకాల్లో భారీ రాయితీలిస్తోంది. చక్కెర విధానం కూడా దేశ విదేశీ కార్పొరేట్లకు అనుకూలంగానే ఉంటోంది. కాకుల్ని కొట్టి గద్దలకు వేయడమంటే ఇదే కదా ! మోడీ సర్కారు అనుసరిస్తున్న విధానాల మూలంగా ఏడాదికేడాది చెరకు సాగు తగ్గిపోతూ వస్తోంది. చక్కెర ఉత్పత్తి కూడా తగ్గి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. రైతుకు గిట్టుబాటయ్యేలా ధర నిర్ణయించడం తొలి చర్యగా ఉండాలి. అతిగా రసాయనిక ఎరువుల వాడకంవల్ల కలిగే నష్టాలను రైతాంగానికి వివరించి, ఆయా భూముల స్వభావం, పంటల సరళికి అనుగుణంగా ఎరువుల వినియోగం, మరోవైపు భూసారాన్ని కాపాడేందుకు పచ్చిరొట్ట ఎరువులు, పంటల మార్పిడి వంటివాటిని శాస్త్రీయ పద్ధతుల్లో అమలు చేసేలా రైతులను విజ్ఞానవంతుల్ని చేయాలి. సమగ్రమైన ప్రణాళికా బద్ధమైన వ్యవసాయ విధానం, పంటల సరళి, సస్యరక్షణ, మార్కెటింగ్ వంటివాటిని సన్న చిన్నకారు రైతాంగాన్ని దృష్టిలో ఉంచుకొని రూపొందించాలి. కానీ కేంద్రానికి అదానీ అంబానీల్లాంటి కార్పొరేట్లు, వాణిజ్య పంటల్లో సాగించే కాంట్రాక్టు వ్యవసాయాన్ని లక్ష్యంగా చేసుకొని సేద్య విధానాలు రూపొందించడం నష్టదాయకం. ఒకవైపు ఆత్మనిర్భర్ భారత్ అని గొప్పలు చెబుతూ ఇంకోవైపున వ్యవసాయ రంగాన్ని కునారిల్లజేయడం మోడీ సర్కారుకే చెల్లింది. చారిత్రాత్మక సుదీర్ఘ పోరాటంతో నల్ల వ్యవసాయ చట్టాలను తిప్పికొట్టిన రైతాంగం మోడీ సర్కారు వ్యవసాయ విధానాల్ని గట్టిగా ప్రతిఘటించాలి. మరిన్ని ఐక్య పోరాటాలు సాగించాలి. అదే మన ముందున్న మార్గం.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

అన్నవరం: స్థానిక సుబ్బరాయపురం లో వేంచేసియున్న దత్తాత్రేయుని ఆలయంలో బ్రహ్మ విష్ణు మహేశ్వర త్రిమూర్త్యాత్మక స్వరూపుడు భక్త వత్సలుడు ,ఆది గురువు శ్రీ గురు దత్తాత్రేయ స్వామివారికి గురుపౌర్ణమి సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. ఉదయం 7.30 గంటలకు విఘ్నేశ్వర పూజ ,పుణ్యాహవాచన , షోడశోపచార పూజలు జరిపి స్వామివారికి రజిత పాదుకలు సమర్పణ పంచామృతాభిషేకం , బిల్వార్చన , పుష్పార్చన , నీరాజన మంత్ర పుష్పములు మొదలగు విశేష పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో ఈ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం ప్రదోష కాలంలో స్వామివారికి పూజలు చేసి ఆలయంలో పల్లకీ సేవ , పంచహారతులు ,నీరాజన మంత్ర పుష్పములు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు శ్రీ సత్యసాయి వైదిక సమాఖ్య ఆధ్వర్యంలో మహేంద్రవాడ జగదీష్ శర్మ , భమిడిపాటి రామకృష్ణ , మహేంద్రవాడ భాస్కర్ , భమిడిపాటి కిషోర్ , నాగాభట్ల లక్ష్మీనారాయణ శర్మ ఈ వైదిక క్రతువులు నిర్వహించారు.

# అప్పన్న ఆలయంలో ఘనంగా ఢిల్లీ విజయోత్సవం



సింహాచలం: అప్పన్న ఆలయంలో ఘనంగా ఢిల్లీ విజయోత్సవం ఎంతో నిర్వహించారు వద్రామానుజాచార్యులు నాడు ఢిల్లీ కొలువులో నవాబుతో వాదించి విజ యం సాధించిన దానికి గుర్తుగా ఏటా ఆషాడ పూర్ణిమనాడు కొం డపై ఈ కార్యక్రమాన్ని నిర్వహించ డం ఆనవాయితీ. శతాబ్దాల క్రితం ఢిల్లీని పాలించిన నవాబు పలు హిందూ ఆలయాలపై దాడులు జరిపాడు. ఆ క్రమంలో తమిళనాడు మేల్కోట్లోని తిరునారాయణ స్వామి దేవాలయంలో నిత్యపూజలు అందుకునే సంపత్కుమారుల ఉత్సవ విగ్రహాలను అపహరించాడు. ఆ విగ్రహాల కోసం ఢిల్లీ వెళ్లిన రామానుజాచార్యులు తన వేద విద్వత్తుతో నబాబును మెప్పించడంతో ఆయన విగ్రహాలు తిరిగి ఇచ్చేందుకు అంగీకరించాడు. వాటికోసం రామా నుజులు కోటలో వెతకగా నవాబు కుమార్తె విగ్రహాలతో ఆడుకోవడం కనిపించింది. వాటిని అడగ్గా

ఇవ్వడానికి నిరాకరించిన ఆమె సంపత్కుమారులతో వివాహం చేయాలని కోరడం, అందుకు రామానుజులు అంగీకరించడం, ఆలయానికి విగ్రహాలు తెచ్చాక వివాహం జరిపి వాటిని పునఃప్రతిష్ఠ చేయడం జరిగింది. ఇలా ఏటా 'ఢిల్లీ విజయం' పేరుతో ఉత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని వైదిక పెద్దలు స్థానాచార్యులు డాక్టర్ టి రాజగోపాల్ మరియు అర్చక స్వాములు చెబుతున్నారు. ఈ ఉత్సవంలో పర్యవేక్షకులు మరియు ధర్మకర్తలు దినేష్ రాజు సంపంగి శ్రీనివాసరావు సువాడ శ్రీదేవి పాల్గొన్నారు.



# యుద్ధ ప్రాతిపదికన వ్యర్థాలను తొలగించండి

## జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ




విశాఖపట్నం జూలై 3:- గిరి ప్రదక్షిణ సందర్భంగా భక్తులు నడిచిన మార్గంలోని వ్యర్థాలను యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ జోనల్ కమిషనర్లను ఆదేశించారు. సోమవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి గిరి ప్రదక్షిణ లో భక్తులు నడిచిన మార్గాన్ని పరిశీలించారు. గిరి ప్రదక్షిణకు లక్షలాది మంది భక్తులు వచ్చారని, వారు నడిచే మార్గంలో ప్రతి చోట పేపర్ ప్లేట్స్, వాటర్ బాటిల్స్, ఆహార పదార్థాల వ్యర్థాలు ఉన్నాయని, ఆయా జోన్ల పరిధిలోని శానిటరీ ఇన్స్పెక్టర్లను, వార్డు సచివాలయ శానిటరీ కార్యదర్శుల నేతృత్వంలో యుద్ధ ప్రాతిపదికన వ్యర్థాలను పారిశుద్ధ కార్మికులచే తొలగించి కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ కు తరలించాలని జోనల్ కమిషనర్లను ఆదేశించారు. గిరి ప్రదక్షిణకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, విద్యుత్తు వెలుగులు లాంటి సదుపాయాలు భక్తులకు కల్పించామని అందుకు సహకరించిన ప్రతి ఒక్కరిని కమిషనర్ అభినందించారు.

# ప్రేమకు ప్రతిరూపమే క్రైస్తవత్వం

## ఎమ్మెల్యే ద్వారంపూడి

### "ఇండియన్ క్రిస్టియన్ డే" సెలబ్రేషన్ కు హాజరైన ప్రజాప్రతినిధులు




కాకినాడ: ప్రేమకు ప్రతిరూపం క్రైస్తవత్వమని క్రైస్తవ సమాజం ఎప్పుడూ తనకు అండగా ఉందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో కాకినాడ మెయిన్ రోడ్డు డి కన్వెన్షన్ హాల్లో రెవరెండ్ డా.బి. హెచ్.వి మూర్తి రాజు అధ్యక్షతన సంఘ కాపరులు, పీఠాధిపతులు సమక్షంలో"ఇండియన్ క్రిస్టియన్ డే" సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ద్వారంపూడి మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మించిన స్థలాన్ని స్వయంగా చూసినప్పుడు ఒళ్లంతా పులకరించిందన్నారు.

జెరూసలేంలో వైఎస్. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వాలని మొక్కుకుని ప్రార్థించానన్నారు.మీ అందరి ఉపవాస ప్రార్థనల వలన దేవుని దయతో జగన్ ముఖ్యమంత్రి అయ్యారని తెలిపారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కురసాల కన్నబాబు మాట్లాడుతూ క్రైస్తవుల గుండెచప్పుడు వినే దేశంలోనే ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి జగన్ అన్నారు. చేసిన వాగ్దానాలు పూర్తిగా నెరవేర్చుమని క్రైస్తవ సంఘాలు సంఘ కాపరులకు రక్షణ కల్పిస్తామని అతి త్వరలోనే క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ క్రైస్తవ సోదరులకు బహుమతిగా ఇవ్వనున్నామని అన్నారు. కాకినాడ ఎంపీ వంగా గీతా విశ్వనాథ్ మాట్లాడుతూ క్రైస్తవ సమాజంలో ఉన్న సీనియర్ దైవ సేవకులకు సన్మానం చేయడం మా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా సభాధ్యక్షులు మూర్తి రాజు క్రైస్తవ సమాజం అందరి తరపున మాట్లాడుతూ పంచాయితీ తీర్మానంతోనే 'చర్చి' నిర్మించుకోవచ్చనే జీవోని ఇవ్వాలని కోరారు. క్రైస్తవుల సమస్యల ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలన్నారు. అనంతరం వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ విభాగం కాకినాడ జిల్లా అధ్యక్షుడు దడాల జాషువా గిరి ప్రజా ప్రతినిధులను దుశ్శాలువాలతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పద్మ, కూడా చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళా దీప్తి, కాకినాడ స్మార్ట్ సిటీ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ సుంకర శివప్రసన్న, బిషప్ జ్యోతి కుమార్, సామ్యూల్ సాగర్, స్టేట్ సివిల్ కార్పొరేషన్ డైరెక్టర్, వైసీపీ నాయకులు జమ్మలమడగక నాగమణి, వర్ధినేని సుజాత ఇమ్మానియేల్ , సి వై ఎఫ్ నాయకులు,సుమారు 800ల మంది క్రైస్తవ నాయకులు, సంఘ కాపరులు, క్రైస్తవులు పాల్గొన్నారు.

# కవి సమయం

## నకిలీ ప్రేమ

యువత అంతా ప్రేమ అనే దీపం చుట్టూ
మిణుగురు పురుగుల వలే భ్రమణం
కని పెంచిన తల్లిదండ్రులను సైతం మోసం చేస్తూ
విద్య,విజ్ఞానాలను పంచే సరస్వతి ఆలయాలను
ప్రేమ కార్యాల పేరిట అపవిత్రం చెయ్యడం ఎంత ఘోరం ?
వీరిది ప్రేమ కాదు , ఇన్ ఫాచ్యుయేషన్ మాత్రమే
అశాశ్వతమైన శారీరక అందాల ఆకర్షణలో పడి
అదే ప్రేమనే భ్రమలో బ్రతుకుతూ
విలువైన కాలాన్ని, శక్తినీ వృధా చేసుకుంటూ
కలల ప్రపంచంలో బ్రతకడం బాధాకరం
విలువైన నిజాన్ని తెలుసుకున్న నాటికి
స్వప్న సౌధం కూలిపోయి భవిష్యత్తు
అంధకార బంధురమై అంతా అగమ్యగోచరం గా అనిపించును

# పంచాంగం

మాసం : ఆషాడ; తిథి: త్రయోదశి రా.8.52; అనూరాధ మ.1.17; వ.రా.6.44ల 8.17.

మంగళవారం 04-07-2023

a **మేషం** : ప్రియతముల రాకపోకలు పెరుగుతాయి. ముఖ్యులలో ఒకరికి వీడ్కోలు పలుకుతారు. మీ సంతానం ఆరోగ్యంలో, విద్యా విషయాల గురించి ఆలోచిస్తారు. కోర్టు వ్యవహారాలు వాయిదా పడుట మంచిది. ప్రయాణాలలో చికాకులు తప్పవు. కార్మికులకు అధిక శ్రమ, చికాకు, త్రిప్పట తప్పదు. కొన్ని వార్తలు మీకు ఆందోళన కలిగిస్తాయి. b **వృషభం** :నూతన వ్యాపారాలు కొనసాగిస్తారు. చేపట్టిన పనులను నిర్విఘ్నంగా పూర్తి చేస్తారు. ఇతర దేశాలు వెళ్లేందుకు చేసే ప్రయత్నాలు అనుకూలిస్తాయి. బంధుమిత్రులలో గుర్తింపు, రాణింపు లభిస్తుంది. స్పెక్యులేషన్ చేసే వారికి మెలకువ అవసరం. సినిమా రంగాల్లోని వారికి సంతృప్తి కానవస్తుంది. పాత సమస్యలు పరిష్కార మార్గంలో నడుస్తాయి. c **మిథునం** : మిమ్మల్ని చూసి ఈర్ష్య పడేవారు అధికంగా ఉన్నారని గమనించండి. హోటల్, తినుబండారాల వ్యాపార రంగాలలోని వారికి అనుకూలమైన రోజు కాదు. సంఘంలో గుర్తింపు, రాణింపు లభిస్తుంది. వ్యవసాయ, తోటల రంగాలలోని వారికి కలసివచ్చును. అధికారులతో సంభాషించేటప్పుడు మెలకువ వహించండి. నిర్మాణ పథకాలలో జయం చేకూరును. d **కర్కాటకం** :గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. స్త్రీలకు మూలక సమస్యలు తలెత్తవచ్చు, జాగ్రత్త వహించండి. పూర్వపు పరిచయ వ్యక్తుల కలయిక సంతృప్తినిస్తుంది. దైవ దర్శనం చేసుకొంటారు. సంఘంలో మీ స్థాయి పెరుగును. కళాకారులకు గుర్తింపు లభిస్తుంది. గత స్మృతులు జ్ఞప్తికి వస్తాయి. ఇంజనీరింగ్, వైద్య రంగాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. e **సింహం** : ఉద్యోగస్తులకు పురోభివృద్ధి కానవచ్చినా.. కొంతమంది మాటతీరు, కొన్ని వార్తలు మీకు ఆందోళన కలిగిస్తాయి. రాజకీయాలలోని వారికి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించండి. నిర్మాణ పథకాలలో జయం చేకూరుతుంది. భాగస్వామి వైఖరి ఆవేదన కలిగిస్తుంది. కుటుంబీకుల మధ్య కొత్త కొత్త విషయాలు చర్చకు వస్తాయి. f **కన్య** : సాహిత్య సదస్సులలోను, బృంద కార్యక్రమాల్లోనూ పాల్గొంటారు. మీ చుట్టుప్రక్కల వారిలో మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. సిమెంటు, ఇసుక, ఇటుక, తాపీ పనివారికి అభివృద్ధి. ఊహించని ఖర్చులు మీ అంచనాలు దాటినా మిత్రుల సహాయ సహకారాల వల్ల సమసిపోతాయి. నిరుద్యోగులు ఉద్యోగానికై చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. g **తుల** : కుటుంబ సభ్యుల మధ్య అనురాగ వాత్సల్యాలు పెంపొందుతాయి. ఆర్థిక విషయాలలో చురుకుదనం కానవస్తుంది. ప్రైవేటు సంస్థలలోని వారు, సహకార సంఘాలలోని వారు పనిలో ఏకాగ్రత వహించలేక పోవడంవల్ల అధికారులతో మాటపడాల్సి వస్తుంది. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిగా సాగుతాయి. అన్ని రంగాలలోని స్త్రీలకు చాలా యోగప్రదంగా ఉండగలదు. h **వృశ్చికం** : బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారంలో మెలకువ వహించండి. ఇతరుల ఆంతరంగిక విషయాలలో జోక్యం చేసుకోకండి. శత్రువులపై విజయం సాధిస్తారు. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తికరంగా సాగుతాయి. తల, మెడ, నడుము, నరాలకు సంబంధించిన చికాకులు ఎదుర్కోక తప్పదు. i **ధనుస్సు** : క్రీడలపట్ల ఆసక్తి పెరుగుతుంది. విదేశాలు వెళ్లేందుకు చేసే ప్రయత్నాలు అనుకూలిస్తాయి. స్టాకిస్టులకు, బ్రోకర్లకు, ఏజెంట్లకు అనుకూలం. పారిశ్రామిక రంగంలోని వారికి సంబంధ బాంధవ్యాలు పెరుగుతాయి. బిల్లులు చెల్లించగలుగుతారు. ప్రయత్నాలలో ఒకరి వైఖరి ఆందోళన కలిగిస్తుంది. పూర్వ పరిచయ వ్యక్తుల కలయిక సంతృప్తినిస్తుంది. j **మకరం** :నూతన పెట్టుబడలకు అనుకూలమైన కాలం. స్టేషనరీ రంగాలలో వారికి నిరుత్సాహం, క్రయ విక్రయదార్లకు యోగప్రదంగా ఉండగలదు. బంగారు, వెండి, లోహ, రత్న వ్యాపారస్తులకు అనుకూలమైన కాలం. మీ వ్యక్తిగత విషయాలు బయటికి తెలియకుండా గోప్యంగా ఉంచండి. ప్రచురణ, పత్రికా రంగంలోని వారికి మందకొడిగా ఉండగలదు. k **కుంభం** :మీ ఆంతరంగిక సమస్యలకు పరిష్కారమార్గం కానవస్తుంది. ఆర్థిక విషయాలలో ఒక అడుగు ముందుకు వేస్తారు. విద్యా, సాంస్కృతిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. భాగస్వాములు ఆసక్తికరమైన విషయాలను చర్చిస్తారు. ఐరన్, ఆల్కహాల్ వ్యాపారస్తులకు మిశ్రమ ఫలితం. వస్త్ర వ్యాపారస్తులకు గుర్తింపు, రాణింపు లభిస్తుంది. L **మీనం** :ప్రియతములలో ఒకరికి వీడ్కోలు పలుకుతారు. వాహన చోదకులకు ప్రమాదం జరిగేందుకు ఆస్కారం ఉంది, జాగ్రత్త వహించండి. కాంట్రాక్టర్లకు నూతన ఒప్పందాలు అనుకూలిస్తాయి. పండ్ల, పూల, కూర వ్యాపారస్తులకు మిశ్రమ ఫలితం కానవస్తుంది. కళంకారీ రంగాలలోని వారికి అభిమాన బృందాలు పెరుగుతాయి. నిరుద్యోగులు స్థిరపడే రోజు.

# దేశంలో మొదటి ప్రాంతీయ రైలు సర్వీసు.. అతి త్వరలో ప్రారంభం!

న్యూఢిల్లీ: దేశంలో మొదటి ప్రాంతీయ రైలు సర్వీసు రాపిడ్ఎక్స్ ఈ నెల (జూలై)లోనే ప్రారంభం కానుంది. 17 కిలో మీటర్ల పొడవుతో ఏర్పాటైన ఈ రైలు సర్వీసులో సాహిబాబాద్, ఘజియాబాద్, గుల్దార్, దుహాయ్ డిపో అనే స్టేషన్లు ఉంటాయని ఎకనమిక్స్ టైమ్స్ పత్రిక ప్రచురించింది. ఈ అన్ని స్టేషన్లు పనులన్నీ పూర్తయి కార్యకలాపాలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నాయని ఓ సీనియర్ అధికారి చెప్పినట్లుగా పేర్కొంది. దీంతోపాటు సాహిబాబాద్ నుంచి మీరట్ సౌత్ స్టేషన్ వరకు 42 కిలోమీటర్ల రైలు సర్వీస్ కూడా పూర్తయింది. దుహాయ్ డిపో తర్వాత 25 కి.మీ సెక్షన్‌ను ప్రాధాన్యతా విభాగం తర్వాత ప్రారంభిస్తారని తెలిసింది. ఈ సెక్షన్‌లో మురదానగర్, మోదీ నగర్ సౌత్, మోదీ నగర్ నార్త్, మీరట్ సౌత్ స్టేషన్లు ఉంటాయి. ఈ సెక్షన్‌లు ఢిల్లీ - మీరల్ రీజనల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (ఆర్ఆర్టీఎస్)లో భాగం. ఇందులో రైళ్లు 160 కి.మీ వేగంతో నడిచే అవకాశం ఉంది.

### 2025 నాటికి 82 కిలో మీటర్లు

ఆర్ఆర్టీఎస్ నిర్మాణం 2019 జూన్‌లో ప్రారంభమైంది. ఆర్ఆర్టీస్ కారిడార్‌ను నిర్మిస్తున్న నేషనల్ క్యాపిటల్ రీజియన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ 2025 నాటికి మొత్తం 82 కి.మీల ఢిల్లీ-ఘజియాబాద్-మీరట్ మార్గాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది. రూ. 30,274 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న ఆర్ఆర్టీస్ ప్రాజెక్ట్‌కు ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్, ఆసియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్, న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకులు నిధులు సమకూర్చాయి. నేషనల్ క్యాపిటల్ రీజియన్ అంతటా సెమీ-హై స్పీడ్ రీజినల్ రైల్ సర్వీస్‌ను ఎన్‌సీఆర్టీసీ అభివృద్ధి చేస్తోంది. నేషనల్ క్యాపిటల్ రీజియన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ అనేది ఢిల్లీ, హర్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాలతోపాటు కేంద్రం ప్రభుత్వం జాయింట్ వెంచర్ కంపెనీ. మీరట్ నుంచి ఢిల్లీకి వెళ్లే ప్రతి రాపిడ్ఎక్స్ రైలులో ప్రీమియం కోచ్ తర్వాత మహిళలకు ఒక ప్రత్యేక కోచ్ ఉంటుంది. రిజర్వ్‌డ్ కోచ్‌లో 72 సీటింగ్ కెపాసిటీ ఉంటుంది.

# ఎబివిపి ఆధ్వర్యంలో ఈనెల 5న పాఠశాలలు బంద్




భీమునిపట్నం, విజయభాను న్యూస్ : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల బంద్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర ఎస్ ఎఫ్ డి కో కన్వీనర్ లోడగల అచ్చిబాబు తెలిపారు. ఈ మేరకు ఆనందపురం లో దీనికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలలో పుస్తకాలు ఏకరూప దుస్తులు విక్రయాలను అరికట్టాలనీ, టెక్నో,ఈ టెక్నో స్మార్ట్,ఒలంపియాడ్, ఇంటర్నేషనల్, లాంటి బ్రాండ్ల పేర్లతో జరుగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టాలనీ, సీబీఎస్ఈ పేరుతో రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు వసూలు చేస్తున్న అధిక ఫీజులను నియంత్రించే పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలనీ, ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించకుండా ఎటువంటి అనుమతులు లేకుండా కార్పొరేట్ , ప్రైవేట్ పాఠశాలలు అక్రమంగా నిర్వహిస్తున్న వసతి గృహాలపై ఆకస్మిక తనిఖీలు చేసి వారి పైన చర్యలు తీసుకోవాలనీ, డీఎస్సీ ద్వారా ఖాళీగా ఉన్న 30 వేలకు పైగా టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలనీ,ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు ఏకరూప దుస్తులు విద్యార్థులకు అందించాలనీ, ఫీజుల నియంత్రణ కొరకు జిల్లాస్థాయిలో కలెక్టర్, విద్యాశాఖ అధికారులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల భాగస్వామ్యంతో కమిటీలను వేయాలనీ తదితరులు డిమాండ్లను తెలిపారు. ఈ కార్యక్రమంలో ముద్దాడ వెంకటేష్,బి.గణేష్, ఎల్.మహేష్, బి.వంశీ,పిన్నింటి గణేష్,ఎన్. ప్రవీణ్, కుప్పా సాయి,బి. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



టీటీవీ రమణమూర్తి దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

రాజాం(విజభాను న్యూస్) : వికాస తరంగిణి రాజాం శాఖ ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలు. వ్యాస పౌర్ణమి సందర్భంగా వికాస తరంగిణి కార్యాలయంలో సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వికాస తరంగిణి సెంట్రల్ ఆర్గనైజింగ్ కమిటీ సెక్రటరీ టిటివి రమణమూర్తి మాట్లాడుతూ వ్యాస మహర్షి మనకు అందించిన వాంగ్మయం ఎనలేనిదని, ఇది మనకు ధార్మిక జీవనం నేర్పుతుందని, ఇందుకోసం ప్రతి ఒక్కరికి ఒక మంచి గురువు అవసరమని తెలియజేశారు. ఈ సందర్భంగా రాజాం పట్టణంలో గత 20 సంవత్సరాలుగా ఉచిత యోగ శిక్షణ అందించడంతో పాటు, పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న టీటీడీ రమణమూర్తి , శ్రీమతి గెడ్డాపు శ్రీలక్ష్మి దంపతులను వారి శిష్యులు ఘనంగా సత్కరించారు,

ఈ కార్యక్రమంలో...

వికాస తరంగిణి ముఖ్య సమన్వయకర్త అమనాన నీలకంఠం, వాకచర్ల పైడిరాజు, మహంతి సత్యనారాయణ, గడే అప్పలనాయుడు, మురపాక గణేష్ ,కొరికాన శ్రీనివాసరావు, అమనాన లలిత, అల్లాడ భాస్కర్ రావు, ముప్పన మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ ఎంవీవీఎస్ మూర్తి 85వ జయంతి



భీమునిపట్నం, విజయభాను న్యూస్ : భీమిలి టి డి పి కార్యాలయంలో గీతం యూనివర్సిటీ వ్యవస్థాపకులు మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ ఎం వి వి ఎస్ మూర్తి 85వ జయంతి వేడుకలు భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా రాజబాబు మూర్తి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో..

రాష్ట్ర కార్య దర్శి గంటా నూకరాజు, ఒకటవ వార్డు పార్టీ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, మూడవ వార్డు జనరల్ సెక్రెటరీ లోడగల నరేంద్ర కుమార్, ఉపాధ్యక్షులు మారోజు సంజీవ్ కుమార్, పాసి త్రినాథ్ కుమార్, దంతులూరి సిద్ధార్థ వర్మ, కనకల అప్పల నాయుడు, ఒకటో వార్డ్ యువత అధ్యక్షులు గరే సదానంద, కొక్కిరి అప్పన్న, చురకల రమణ, సి లొడగల వెంకటరావు, టిఎన్టియ సి నాయ కులు వియ్యపు పోతురాజు, నాయకులు తాటిపూడి అప్పలరాజు, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# 58వ వార్డులో సాయిబాబా ఆలయంలో

## ఘనంగా గురుపౌర్ణమి పూజలు



ములగాడ (విజయభాను న్యూస్ ): జీవీఎంసీ 58వ వార్డ్ పిలకవనిపాలెం సీతారామలయంలో వేమన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురుపౌర్ణమి సందర్భంగా సోమవారం షిర్డీ సాయిబాబా వారికి క్షిరాభిషేకం, అన్నాభిషేకం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేమన సంక్షేమ సంఘం పెద్దలు అధ్యక్షులు కనకరెడ్డి, సభ్యులు రాజశేఖర్ రెడ్డి, రావడ భూలోక రెడ్డి వైఎస్ఆర్ సీపీ నాయకులు గొందేసి సత్యనారాయణ రెడ్డి, మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ చుక్కవరలక్ష్మి ,మహిళా మండల గౌరవ అధ్యక్షులు గొందేసి పద్మావతి,అధ్యక్షులు వేణుబై, రావాడ సత్యవతి తదితర మహిళలు పాల్గొన్నారు.

# నవరత్నాలతో క్రైస్తవులకు 250 కోట్ల రూపాయల లబ్ధి

## ఎంపీ గీత, ఎమ్మెల్యేలు ద్వారంపూడి, కన్నబాబులు వెల్లడి



కాకినాడ (విజయభాను న్యూస్) : రాష్ట్రంలో ఉన్న క్రైస్తవుల అభివృద్ధికి వైసిపి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి సంక్షేమం కోసం అనేక పథకాలను తీసుకువచ్చిందని కాకినాడ ఎంపీ వంగా గీత, ఎమ్మెల్యేలు కురసాల కన్నబాబు, ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం కాకినాడలోని డి కన్వెన్షన్ హాల్లో వైకాపా కాకినాడ జిల్లా మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో ఇండియన్ క్రిస్టియన్ డే సెలబ్రేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గీత, ద్వారంపూడి, కన్నబాబులు మాట్లాడుతూ సీఎం జగన్ కులమతాలకు, పార్టీలకు అతీతంగా నవరత్నాల పథకాలను అందిస్తున్నా రన్నారు. తద్వారా రాష్ట్రంలోని లక్షా 25 వేల మంది క్రైస్తవులకు 250 కోట్ల రూపాయల మేర లబ్ధి చేకూరిందని చెప్పారు. 2024 ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీ విజయానికి కృషి చేయాలని వారు కోరారు. క్రైస్తవులపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పేద సంఘ కాపరులకు, పెద్దలకు గౌరవ వేతనం ఇస్తున్నామని గీత, ద్వారంపూడి, కన్నబాబులు చెప్పారు. వైఎస్ఆర్ క్రిస్టియన్ మైనార్టీ విభాగం కాకినాడ జిల్లా అధ్యక్షుడు జాషువా గిరి దడాల, వైఎస్ఆర్సిపి క్రిస్టియన్ మైనారిటీ సెల్ జోనల్ ఇంచార్జ్ జాన్ వెస్లీ, క్రిస్టియన్ మైనారిటీ సెల్ స్టేట్ అధ్యక్షుడు జాన్సన్, సివైఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ బిహెచ్బి మూర్తి రాజు పేర్కొన్నారు. కాకినాడ మెకార్లిన్ స్కూల్లో ఇండియన్ క్రిస్టియన్ డే సెలబ్రేషన్స్ సాయంత్రం ఐదు గంటల నుండి ప్రారంభం అవుతుందని తెలిపారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం క్రైస్తవులకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. పాస్టర్లకు, సంఘ పెద్దలకు గౌరవ వేతనం వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో ఇస్తున్నట్లు చెప్పారు. అలాగే దేశంలో మణిపూర్ రాష్ట్రంలో దాస్టికాలు ఆగాలని జరుగుతున్న హింసను వారు ఖండిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కాకినాడ మార్కెట్ కమిటీ చైర్మన్ పసుపులేటి వెంకటలక్ష్మి, నగర వైకాపా అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, ఏపిపిఎస్సి మెంబర్ ఎన్ సోనీవుడ్ కాకినాడ స్మార్ట్ సిటీ అధ్యక్షుడు పాకా కృపావరం, జిల్లా ప్రధాన కార్యదర్శులు డి నరేంద్ర, వై శ్రీనివాస్, సిహెచ్ ప్రసాద్లతోపాటు వివిధ మండలాలకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులు, క్రిస్టియన్ నేతలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కార్యవర్గ సభ్యులను సత్కరించారు.

# ఉపాధి హామీ పథకాన్ని పట్టణాల్లో అమలు చేయాలి



రాజాం (విజయభాను న్యూస్) : ఉపాధి హామీ పథకాన్ని పట్టణాల్లో అమలు చేయాలని రాజాం మున్సిపల్ కార్యాలయం వద్ద రాజా%శీ% మున్సిపాలిటీ పరిధిలో గల పొనుగుటీ వలస గ్రామస్తులు సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వేతన దారులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టణ పేదల్ని పట్టించుకోవడం లేదని, ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు వర్తింప చేయకుండా పట్టణ పేదలను ఉపాధికి దూరం చేస్తున్నారని, రాజా మున్సిపాలిటీ పేరుతో గత 20 సంవత్సరాలుగా గ్రామానికి ఉపాధి హామీ పథకాన్ని వర్తింప చేయకుండా కూలీలకు ఉపాధి లేకుండా చేస్తున్నారని అన్నారు. పొనుగు టీ వలస గ్రామంలో నూటికి 90 మంది రోజువారి కూలి మీద బ్రతికే వాళ్ళని, కూలి దొరకగా ఉపాధి అవకాశాలు లేక వలసలు గ్రామం నుండి వెళ్లిపోతున్న పరిస్థితి ఉందని, వ్యవసాయ ఆధారితంగా బ్రతికే వాళ్ళ ఎక్కువమంది గ్రామంలో ఉన్నారని, ఆ పనులు కూడా దొరికే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పనులు ప్రారంభించాలని కోరుతూ నినాదాలు చేశారు. ఈ సమస్యను పరిష్కరిస్తామని మున్సిపల్ కార్యాలయ అధికారులు వెల్లడించడంతో వివాదం తాత్కాలికంగా సద్దుమణిగింది.

# లిఖితపూర్వక ప్రకటనను ఖండించిన పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు చింతకాయల



పరవాడ :-పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ ఎ.సూర్య కుమారి లెటర్ నెంబర్ 1809293 (1/7/2023) లిఖితపూర్వక ప్రకటనను ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్, రాష్ట్ర సర్పంచుల సంఘం పత్రికా ప్రకటన చేసిందని పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు చింతకాయల ముత్యాలు పేర్కొన్నారు.. సోమవారం అయినా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సర్పంచుల సంతకం లేకుండా సర్పంచులు నిధులను దొంగలించి దారి మళ్లించిన 8660 కోట్ల రూపాయలపై పంచాయతీరాజ్ కమిషనర్ లిఖితపూర్వక సమాధానం విడుదల చేయాలి అన్నారు..జూలై ఒకటో తారీఖున ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ ఎ.సూర్య కుమారి 2022 -23 సంవత్సరానికి గాను 15వ ఆర్థిక సంఘం నిధులు 2010 కోట్ల రూపాయలకు గాను 988 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిందని వాటిని త్వరలో సర్పంచుల పి .ఎఫ్ .ఎం. ఎస్ ఖాతాలో జమ చేస్తామని, రెండవ విడత నిధులకు ప్రతిపాదనలు పంపుతామని కమిషనర్ లిఖిత పూర్వక సమాధానం విడుదల చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము పేర్కొన్నారు.. 2022 -23 వ ఆర్థిక సంవత్సరం పూర్తయి కూడా నాలుగు నెలలు పూర్తయింది. రెండు సంవత్సరాల క్రితం పంపాల్సినటువంటి ప్రతిపాదనలు ఇప్పుడు పంపడం అంటే రాష్ట్ర అభివృద్ధి పైన, గ్రామాల ప్రజల పట్ల ,సర్పంచుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి అభిప్రాయం ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు.. పంచాయతీరాజ్ కమిషనర్ హెూదాలో ఉండి లిఖిత పూర్వక ప్రకటన విడుదల చేసే ముందు గతంలో 14 ,15వ ఆర్థిక సంఘం నిధులు కేంద్ర ప్రభుత్వం నుండి గ్రామ పంచాయతీలకు విడుదల చేసినటువంటి 8660 కోట్ల రూపాయలు సర్పంచుల సంతకం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం దొంగలించి దారి మళ్లించిన విషయాన్ని కూడా లిఖితపూర్వక సమాధానం విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర సర్పంచుల సంఘం డిమాండ్ చేస్తుంది అన్నారు. సర్పంచుల సంతకం లేకుండా 8660 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం దొంగలించి దారి మళ్లించిన నిధులను వెంటనే మా సర్పంచుల పి.ఎఫ్.ఎం.ఎస్ ఖాతా నందు జమ చేయాలి అని డిమాండ్ చేశారు. గత ఆర్థిక సంవత్సరం2022- 23 కుగాను రావలసినటువంటి 15వ ఆర్థిక సంఘం నిధులు 2010 కోట్లు వెంటనే సర్పంచుల పి.ఎఫ్.ఎం.ఎస్ ఖాతాలో జమ చేయాలి అన్నారు..ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023- 24 సంవత్సరానికి గాను 15వ ఆర్థిక సంఘం నిధులు 2020 కోట్ల రూపాయలను వెంటనే సర్పంచుల పి.ఎఫ్.ఎం.ఎస్ ఖాతాలో జమ చేయాలి అన్నారు..మొత్తంగా రాష్ట్ర ప్రభుత్వం దొంగలించి దారి మళ్లించిన 8660 కోట్లు, 2022-23 ఆర్థిక సంవత్సరం రావలసిన నిధులు 2010 కోట్లు ,2023 -24 ఆర్థిక సంవత్సరం రావలసినటువంటి నిధులు 2020 కోట్లు మొత్తం ఇప్పటివరకు ఆర్థిక సంఘం ద్వారాసర్పంచులకు హక్కుగా రావలసిన12690 కోట్ల రూపాయలు మా సర్పంచుల ఖాతాలో జమ చేసేంతవరకు రాజీలేని పోరాటాలు చేస్తామని .భవిష్యత్ ఆందోళన కార్యక్రమాల కార్యాచరణకు త్వరలో రాష్ట్ర కార్యవర్గం సమావేశమై భవిష్యత్ ఆందోళన కార్యక్రమాలను రూపొందిస్తుందని తెలియజేస్తున్నాము అని పేర్కొన్నారు..వానాపల్లి లక్ష్మిముత్యాలరావు రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు.. మోటూరు సన్యాసినాయుడు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ సర్పంచ్ ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఉన్నారని పేర్కొన్నారు..పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ సూర్య కుమారి విడుదల చేసిన లేఖను జత పరచడమైనది అని పంచాయతీరాజ్ చాంబర్ ఉపాధ్యక్షులు చింతకాయల ముత్యాలు ఈ సందర్భంగా తెలిపారు..

# వనదుర్గమ్మవారి ఆలయంలో ఘనంగా ప్రత్యంగిరా హెూమం



అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా క్షేత్ర రక్షకురాలైన వనదుర్గమ్మవారి ఆలయంలో సోమవారం ఘనంగా ప్రత్యంగిరా హెూమం నిర్వహించారు.

దుష్ట శక్తులను రక్షించేది, శత్రువుల భాధల నుండి రక్షణ కొరకు సకల కార్యముల యందు విజయం చేకూర్చడానికి నిర్వహించే ప్రత్యంగిరా దేవతా హెూమాన్ని లోక శ్రేయస్సు కొరకు, సర్వజనహితం కొరకు దేవస్థానం వారు ఘనంగా ప్రత్యంగిరా హెూమం నిర్వహించారు. ముందుగా విఘ్నేశ్వరుని పూజ చేసి ప్రత్యంగిరా దేవతా వేద మంత్రాలను పారాయణము చేస్తూ హెూమాన్ని చేసారు.

అనంతరం వేద మంత్రోఛ్చారణలు, మంగళ వాయిద్యాలు నడుమ సుగంధ భరిత ద్రవ్యాలను షోడశోపచార పూజలు చేసి మహా పూర్ణహుతి సమర్పించారు.పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు ఇంద్రగంటి.నరసింహమూర్తి ఆధ్వర్యంలో

కళ్యాణ బ్రమ్మ చామర్తి. కన్నబాబు,అర్చకులు చల్లపల్లి.ప్రసాద్ శర్మ, కూచిభట్ల.ప్రసాద్, చిట్టెం.వాసు,సుధీర్ మరియు వేద పండితులు, వైదిక బృందం ఆద్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో

దేవస్థానం కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ ఆజాద్ మరియు దేవస్థానం అధికారులు, సిబ్బంది, భక్తులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



29వ వార్డు రామజోగిపేట & అంగటిదిబ్బ సర్వమత శ్రీ సాయిరామ్ మందిర్ మహిళా మండలి వ్యవస్థాపకులు వియ్యపు చిన్నారావు ఆహ్వానం మేరకు గురుపౌర్ణిమి సందర్భంగా సాయి బాబాని దర్శించికొని తదనంతరం సాయి బాబా భక్తులు విశాఖ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మన్యాల శ్రీనివాస్ కి చిరు సత్కారం చేయటం జరిగింది.

# టు వీలర్స్ మెకానిక్స్ కు గుర్తింపు కార్డులు ఇవ్వాలి



కాకినాడ (విజయభాను న్యూస్) : టు వీలర్స్ మెకానిక్స్ కు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ టు వీలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అసోసియేషన్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు టు వీలర్ సృష్టికర్త గాట్లీబ్ డైమ్లర్ జయంతి సందర్భంగా మెకానిక్స్ డే ఘనంగా జరిపారు. యూనియన్ కార్యాలయంలో గాట్లీబ్ డైమ్లర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి కలెక్టరేట్ వరకు భారీగా స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. తమ డిమాండ్స్ పై కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కు డిమాండ్స్ తో కూడిన వినతపత్రాన్ని అందచేశారు. టు వీలర్స్ మెకానిక్స్ కు అందరికీ రవాణా శాఖ ద్వారా గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు చేయాలని, హెల్త్ మరియు ఆర్థిక భీమా సౌకర్యం కల్పించాలని, విప్లవాత్మక నూతన సాంకేతిక పరిజ్ఞానం బి. ఎస్. 5, బి.ఎస్ 6 మెకానిక్ లకు రాష్ట్ర ప్రభుత్వం శిక్షణ ఇచ్చే ఏర్పాటు చేయాలని, వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు చేసి దాని ద్వారా గుర్తింపు పొందిన ప్రతి మెకానిక్ షేడ్ కి ష్యూరిటీ లేని పద్ధతిలో బ్యాంకులు ద్వారా 3 లక్షల రూపాయిల వరకు ముద్రా రుణాలు ఇప్పించాలని, 55 సంవత్సరాలు నిండిన అర్హులైన వర్కర్ కు నెలకు 5 వేల రూపాయిలు ఫెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జి. కన్నారావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి యు. రమణ, కాకినాడ సిటీ అధ్యక్షుడు టి. సతీష్, కార్యదర్శి సిహెచ్. విజయకుమార్, దుర్గారావు, కన్నా, శివ, రవి, శ్రీను, మధు, భాషా, రమణ తదితర నాయకులు నగరంలోని అనేక మంది టు వీలర్ మెకానిక్స్ పాల్గొన్నారు.

# 35వ వార్డులో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) : విశాఖ దక్షిణ నియోజకవర్గం 35 వ వార్డు పరిధిలో శ్రీ సాయిబాబా ఆలయం లో గురు పౌర్ణమి వేడుకలు అంబరాన్ని అంటే సంబరాలతో మహా వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు జరిగినాయి సందర్భంగా మన 35వ వార్డ్ వైఎస్ఆర్సిపి కార్పొరేటర్ విలురి భాస్కర రావు విచ్చేసి బాబా ని దర్శించి ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో నిండు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించి సర్వేజనా సుఖినోభవంతు అని. బాబా కి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది పూజ అన%శీ%తరం భక్తులకు కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు చేతుల మీదుగా తీర్థ ప్రసాదములు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దుర్గలమ్మ అమ్మవారి దేవస్థానం ధర్మకర్తలు భక్తి మంగరాజు యల్ల రామనమ్మ రామాలయం సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు అలాగే 35వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## న్యూ పోర్ట్ పోలీస్టేషన్ పరిధిలో

# ద్వి చక్ర వాహనం దగ్ధం




గాజువాక(విజయభాను న్యూస్ ): న్యూ పోర్ట్ పోలీస్టేషన్ పరిధి దయాల్ నగర్లో బైక్ దగ్ధం అయ్యింది. ఆదివారం అర్ధరాత్రి ఇంటి ముందు పార్క్ చేసిన కళ్యాణ్ బాబు అనే వ్యక్తి బైకు ( ఏపీ 39 ఎన్ 8337) ను గుర్తుతెలియని వ్యక్తులు తగలబెట్టారు. దీనికి సంబంధించి బాధితుడు సోమవారం ఉదయం న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అయితే ఇటీవల కాలంలో గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ తరహా కేసులు అధికమైనట్లు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# భారత దేశ రాష్ట్ర ప్రజల క్షేమం కొరకై ప్రార్థించుదాం

## – విశాఖ పార్లమెంట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఉరుకూటి డేవిడ్



గాజువాక (విజయభాను న్యూస్) : తెలుగుదేశం పార్టీ ఆఫీస్ లో సోమవారం భారతీయ క్రైస్తవ దినోత్సవం సందర్భంగా క్రైస్తవ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకొని, ఈ సందర్భంగా విశాఖ పార్లమెంట్ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు ఉరుకూటి డేవిడ్ మాట్లాడుతూ క్రైస్తత్వం ఒక మతం కాదని,ఒక మార్గం అని, ఏసుక్రీస్తు ప్రభువారిలో 12 మంది శిష్యులలో ఒకరైన అపోస్తులుడైన తోమా భారతదేశమునకు వచ్చి, క్రీస్తు రక్షణ సువార్తను అందించి, ఆయన హత సాక్షులుగా ప్రభువు కొరకే ప్రాణాలు అర్పించారని ,కనుక క్రీ,శ 72వ సంవత్సరం జులై 3న ఇండియన్ క్రిస్టియన్ డే జరుపుకొనుటకు నిర్ణయించుకున్నారని తెలిపారు. అందులో భాగంగా మెరుగైన సమాజం కొరకే అందరం కలిసికట్టుగా ఉండాలని, ప్రేమ, కరుణ,జాలి, క్షమించే గుణం, దయాతత్వం గుణాలను అవలంబించు కోవాలని, మానవాళికి కష్టమైనప్పటికి కూడా, వీటిని కలిగి ఉన్న ప్రతి దేశం, రాష్ట్రం,కుటుంబాలు సుభిక్షంగా ఉంటాయని అన్నారు. కానీ ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులు మానవాళికి మనుగడకు, మానవత్వం,కరువైందని, ఇటివలే మణిపూర్ ఘటన చాలా దారుణమైన పరిస్థితులు ఏర్పడి, సుమారు 500 చర్చలను ధ్వంసం చేయడమే కాకుండా 200 మందిని సజీవ దహనం చేయడం దారుణమని, మత విద్వేషాలకు వీటికి తార్కానంగా నిలబడిందని, అందుకు గాను భారతదేశలో మతాలకు, ప్రాంతాలకు, కులాలకు అతీతంగా అందరూ ఐక్యమత్యం, సమానత్వంతో కలిగి ఉండాలని అన్నారు. అందుకు దేశ నాయకులు చొరవ చూపించాలని కోరారు. ఈనెల 10 తేదీన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్నటువంటి యువగళం లో భాగస్వాములు అవ్వడానికి, విశాఖ పార్లమెంట్ క్రిస్టియన్ మైనార్టీ సభ్యులు హాజరవుతున్నారని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్, కైలాస్, ప్రభాకర్, తిమోతి, బొల్లవరపు, చిన్ని,ఆంథోని, మణికుమార్, యెహోషువా, కుమార్,సాల్మన్, థామస్, జోసప్తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా బస్సు యాత్రను జయప్రదం చెయ్యండి: మాజీ మంత్రి కోండ్రు



రాజాం (విజయభాను న్యూస్) : విజయనగరం జిల్లాలో ఈనెల 4వ తేదీ మంగళవారం నుంచి భవిష్యత్తు గ్యారంటీ చైతన్య రథం బస్సు యాత్ర ప్రారంభం కానుందని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ అన్నారు,విజయనగరంలో అశోక్ గజపతిరాజు బంగ్లాలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో కోండ్రు మాట్లాడుతూ అయిదు రోజుల పాటు ఈ బసూయాత్ర కొనసాగనుందని విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలోని అయిదు నియోజకవర్గాల్లో తిరగనున్నట్లు తెలిపారు,4న విజయనగరం,5న నెల్లిమర్ల,6న చీపురుపల్లి,7వ తేదీన రాజాం,ఎనిమిదిన బొబ్బిలి నియోజకవర్గంలో ఉంటుందన్నారు, విజయనగరం జిల్లాలో కార్యక్రమం జయప్రదం చేయాలని కోండ్రు పిలుపునిచ్చారు,వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ వైసీపీ ప్రభుత్వం వైఫల్యాలను ఎడగట్టనున్నారు, జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూపకల్పన చేసిన మానిఫెస్టో పేద మధ్యతరతి ప్రజల్లో ఎంతో సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారన్నారు,మహిళల కోసం మహాశక్తి18 ఏళ్ల నుంచి 59 ఏళ్లలోపు మహిళలకు నెలకు రూ.1500 ఇంట్లో ఉండే మహిళలు ఎంత మంది ఉంటే అంతమందికీ ఆడబిడ్డనిధి,ఇంట్లో చదువుకొనే పిల్లలు ఎంతమంది ఉన్నా అందరికీ ఒక్కొక్కరికి 15 వేల చొప్పున ప్రోత్సాహకం,దీపం పథకం క్రింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం,మహిళలు జిల్లాలో ఎక్కడి నుంచి ఎక్కడికి ప్రయాణించినా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,ఇద్దరికంటే ఎక్కువ సంతానం ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులు అనే నిబంధన తొలగింపు,తాగునీటి కోసం మహిళలు ఎక్కడెక్కడి నుంచో నీరు మోసుకొంటూ తెచ్చుకోవాల్సిన అవసరం లేకుండా ఇంటింటికీ తాగునీటి కొళాయి కనెక్షన్, పేదవారిని జీవితాంతం పేదరికంలోనే ఉంచడం కాకుండా వారిని ధనికులను చేయడానికి పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ తరహాలో ప్రజల భాగస్వామ్యంతో నిర్దిష్ట కార్యక్రమం వంటి విప్లవాత్మక మైన పథకాలు తెచ్చి మహిళలను మహారానులుగా తీర్చిదిద్దేందుకు వంటి పథకాలు రూపకల్పన దేశానికి ఆదర్శం అని కోండ్రు అన్నారు, ప్రజలకు అందుబాటులో ఉండే నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి సామాన్య ప్రజల నడ్డి విరిచారన్నారు,రాష్ట్రం నలుమూలలా ఎక్కడ చూసినా భూ ఆక్రమణలు,దాడులు ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు చేపట్టడమే పాలనగా కొనసాగిస్తూ సీఎం జగన్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని అన్నారు, సీఎం జగన్ మోహన్ రెడ్డి పదిలక్షల కోట్లకు పైగా అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని దుయ్యబట్టారు,

రాష్ట్రానికి మళ్ళీ మంచిరోజులు రావాలంటే అది చంద్రబాబు తోనే సాధ్యం అని అన్నారు,భవిష్యత్తులో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలుగుదేశం పార్టీదే అఖండ విజయం అని మాజీ మంత్రి కోండ్రు ధీమా వ్యక్తంచేశారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఇంచార్జిలు నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

# నిర్వాసితులు పరిశ్రమ గేటు వద్ద ధర్నా

పరవాడ:–పరవాడ మండలంలో రాంకీ ఫార్మసిటీ ఎస్ ఈ జెడ్ లో ఆర్ జి ఎల్ పరిశ్రమలో సోమవారం నిర్వాసితులు పరిశ్రమ గేటు వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ సోమవారం ఆందోళన జరుగుతున్న గేటు వద్దకెళ్లి నిర్వాసితులకు మద్దతు పలికారు నిర్వాసితులను పరిశ్రమల పర్మినెంట్ చేయాలని కార్మిక చట్టాలు కార్మిక హక్కులను అమలు చేయాలని రెండు సంవత్సరాలు పూర్తి చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను కూడా పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు స్థానికులకు 75% ఉపాధి కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చట్టం చేసిన పరిశ్రమంలో అమలు కావడం లేదని అన్నారు భూములు సర్వసం కోల్పోయిన నిర్వాసితులు రోడ్డు పాలు చేయడం అన్యాయమన్నారు నిర్వాసితులకు ప్రభుత్వ ఆర్ కార్డులు ఇచ్చిన ఫలితం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే నిర్వాసిత కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారునిర్వాసితులు కార్మికులను యాజమాన్యం చులకనగా చూస్తే సహించమని పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని వైసిపి నేత ఇల్లపు ప్రసాద్ హెచ్చరించారు ఈ ఆందోళన కార్యక్రమంలో ఇల్లపు వాసు, బొద్ధపు చెన్నారావు, బుగిడి రామ గోవిందా, కే ఈశ్వరరావు, నిర్వాసితకార్మికులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు అనంతరం యాజమాన్యంతో జరిగిన చర్చల్లో కార్మికులను విధుల్లోకి తీసుకోవడానికి యాజమాన్యానికి తెలియజేసి పర్మినెంట్ చేయడానికి చర్యలు చేపడతామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు పరవాడ సిఐ పోలీస్ అధికారులు పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

# నూతన ఎంఈఓ 1గా ఎం.దివాకర్‌రావు పదవీ బాధ్యతలు స్వీకరణ



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలం నూతన ఎంఈఓ 1 గా ఎం. దివాకర్ రావు సోమవారంపదవీ బాధ్యతలు స్వీకరించారు.. ఈయన గతంలో అరుకు గవర్నమెంట్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వర్తించి, అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరిలో ఎఫ్ ఐ సి గా విధులు నిర్వహించారు.. ఇటీవల జరిగిన కౌన్సిలింగ్లో పరవాడ ఎంఈఓ-1 గా విచ్చేసారన్నారు.. ఈయన శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండలం పాతపట్నం గ్రామం ఆయన స్వస్థలం అన్నారు...

# నటనకు దిక్సూచి ఎస్.వి.ఆర్... ఎమ్మెల్యే కన్నబాబు

### వెండితెర ఇలవేల్పు ఎస్వీఆర్... కురసాల

### ఘనంగా విశ్వ నట చక్రవర్తి ఎస్వీఆర్ 105వ జయంతి వేడుకలు..

### ఎస్వీఆర్ స్మారక కళావేదిక ఆధ్వర్యంలో కళాకారులకు ఘన సత్కారం..



కాకినాడ రూరల్ (విజయభాను న్యూస్) : నటనకు నేటి తరానికి దిక్సూచి విశ్వ నట చక్రవర్తి ఎస్.వి.ఆర్ మాజీమంత్రి, ఎమ్మెల్యే కన్నబాబు, వెండితెర ఇలవేల్పు మహానటుడు సామర్ల వెంకట రంగారావు అని రూరల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ కొనియాడారు. ఎస్వీఆర్ 105వ జయంతి సందర్భంగా ఎస్వీఆర్ కళావేదిక మరియు కురసాల కళ్యాణ్ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో స్థానిక నాగమల్లి తోట ఎస్వీఆర్ జంక్షన్ వద్ద ఆయన కాంస్య విగ్రహానికి మాజీ మంత్రి ఎమ్మెల్యే కన్నబాబు డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ గజమాలవేసి ఘన నివాళు లర్పించి జోహార్ ఎస్.వి.ఆర్ అంటూ స్మరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ మన కాకినాడ నాటక రంగం నుండి వెండితెరకు వెళ్లి చిత్ర సీమలో ఎన్నో పాత్రలను పోషించి విశ్వ నట చక్రవర్తిగా ప్రపంచ దేశాల్లో గుర్తింపు తెచ్చుకున్న తొలి తెలుగు నటుడు ఎస్.వి.ఆర్ అని అన్నారు. ఆనాడు కేంద్ర మంత్రిగా ఉన్న చిరంజీవితో తను ఎస్వి రంగారావు కాంస్య విగ్రహాన్ని ఇక్కడ ఏర్పాటుచేసి ప్రారంభోత్సవం చేయించడం జరిగిందని ఇది తన జీవితంలో మరచిపోలేని మధుర ఘట్టం అన్నారు. అనంతరం వివిధ కళా రంగాల్లో రాణిస్తున్న కళాకారులకు దుస్సాలు వా తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాపు రత్న బసవ ప్రభాకర్ రావు, ఎంపీపీ, గోపిశెట్టి పద్మజ బాబ్జి, జడ్పిటిసి కిట్టు, స్టేట్ సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ జమ్మలమడక నాగమణి, వైసిపి నాయకులు ఐ శ్రీను, పబినీడి పాపారావు, పెదపాటి నాగబాబు. నల్ల రాణి శ్రీనివాస్, సారథి, గగరిన్, చిన్న, కర్రి చక్రధర్, సిద్ధ శివాజీ, ధోని శ్రీను. వినాయక మాధవ రావు, వెంకటేష్ నాయుడు, సురేష్, అడ్డాల శ్రీలక్ష్మి, పెద్దిరెడ్డి రామలక్ష్మి, భువనేశ్వరి, కరీం భాష, నందిపాటి ఆది, కొప్పిశెట్టి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## డయాబెటిస్‌ను తగ్గించే

# నల్ల మిరియాల డ్రింక్...

ప్రపంచ వ్యాప్తంగా అధిక శాతం మందికి వస్తున్న వ్యాధుల్లో డయాబెటిస్ ఇప్పుడు అగ్రస్థానంలో కొనసాగుతోంది. టైప్-1 కన్నా నేడు అధిక శాతం మంది టైప్-2 డయాబెటిస్ బారిన పడుతున్నారు. ఇందుకు కారణాలు కూడా అనేకం ఉంటున్నాయి. జన్యువుల ప్రభావం, జీవనం, ఆహార శైలిలో మార్పులు, దీర్ఘకాలిక వ్యాధులు, స్థూలకాయం ఇలా కారణమేమున్నా నేడు అధిక శాతం మంది టైప్-2 డయాబెటిస్ బారిన పడి ఇతర సమస్యలను కూడా కొని తెచ్చుకుంటున్నారు. ఈ క్రమంలో వారు నిత్యం వ్యాయామం చేయడంతోపాటు సరైన పౌష్టికాహారాన్ని తగిన సమయానికి తీసుకోవడం అనివార్యంగా మారింది. అయితే వీటితోపాటు నల్ల మిరియాలతో చేసే ఓ డ్రింక్‌ను రోజూ తాగడం వల్ల కూడా డయాబెటిస్‌ను నియంత్రించుకోవచ్చు.

అంతేకాదు బరువు తగ్గేందుకు, శరీర నొప్పులు తగ్గించుకునేందుకు, శక్తి కోసం, మలబద్ధకాన్ని నివారించేందుకు, డీహైడ్రేషన్‌కు గురి కాకుండా, ఆకలిని కంట్రోల్ చేయడానికి, ఎముకల బలం కోసం కూడా ఈ డ్రింక్ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇప్పుడు నల్ల మిరియాల డ్రింక్‌ను ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం.



**కావల్సిన పదార్థాలు...**

నీరు - 2 కప్పులు

నల్ల మిరియాల పొడి - 2 టీస్పూన్లు

ఉప్పు - తగినంత


గులాబీ పువ్వు రెక్కలు - కొద్దిగా

**తయారీ విధానం...**

ఒక చిన్న బౌల్‌లో 2 కప్పుల నీటిని తీసుకుని అందులో 2 టీస్పూన్ల నల్ల మిరియాల పొడిని వేసి బాగా కలపాలి. అనంతరం ఆ ద్రవాన్ని మరిగించాలి. కొద్దిగా మరిగాక అందులో కొంత ఉప్పు, కొన్ని గులాబీ పువ్వు రేకులను వేయాలి. అనంతరం మళ్లీ ఆ ద్రవాన్ని మరిగించాలి. ద్రవం మరిగాక దాన్ని దించి గోరు వెచ్చని స్థితి వచ్చే వరకు చల్లార్చాలి. తరువాత వడకట్టి తాగేయాలి. అయితే ఈ డ్రింక్‌ను నిత్యం రెండు సార్లు తీసుకుంటే ఇంకా మంచి ఫలితం కనిపిస్తుంది.

# అధిక బరువును తగ్గించే గోరువెచ్చని నీరు..!

ఆరోగ్యంగా ఉండాలంటే నిత్యం తగినంత నీటిని తాగమని వైద్యులు చెబుతారు. నీటిని సరైన మోతాదులో తాగడం వల్ల మనకు ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయి. శరీరం ఎల్లప్పుడూ హైడ్రేటెడ్‌గా ఉంటుంది. ద్రవాలు నియంత్రణలో ఉంటాయి. అయితే రోజుకు సరిపడా నీటిని తాగడం తప్పనిసరే అయినా, ఉదయాన్నే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిని తాగితే ఇంకా ఎన్నో ఆరోగ్యకర ప్రయోజనాలు కలుగుతాయని వైద్యులు చెబుతున్నారు. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.



1. ఉదయాన్నే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిని తాగితే శరీరంలోని విష పదార్థాలన్నీ బయటకు వెళ్లిపోతాయి. జీర్ణ సంబంధ సమస్యలు తొలగిపోతాయి. జీర్ణక్రియ మెరుగు పడుతుంది.

2. మెటబాలిజం ప్రక్రియ మెరుగు పడుతుంది. దీని వల్ల శరీరంలో అదనపు క్యాలరీలు చేరవు. మనం తినే ఆహారం నుంచి ఎప్పటికప్పుడు విడుదలయ్యే క్యాలరీలను శరీరం ఖర్చు చేస్తుంది.

3. కండరాల నొప్పులు, ఒళ్లు నొప్పులు తగ్గిపోతాయి. ప్రధానంగా రుతు సమయంలో మహిళలకు వచ్చే సమస్యలు అంతగా బాధించవు.

4. బరువు వేగంగా తగ్గాలనుకునే వారు నిత్యం ఉదయాన్నే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిని తాగాలి. దీని వల్ల శరీర మెటబాలిజం ప్రక్రియ వేగవంతమవుతుంది. దీంతో అదనంగా ఉన్న క్యాలరీలన్నీ త్వర త్వరగా ఖర్చయిపోతాయి.

5. రక్త సరఫరా మెరుగు పడుతుంది. శరీరంలోని అవయవాలన్నింటికీ రక్తం సరిగ్గా అందుతుంది. వ్యర్థ పదార్థాలు కూడా తొలగించబడతాయి.

6. వృద్ధాప్య ఛాయలు కనిపించవు. యాంటీ ఏజింగ్ లక్షణాలు తగ్గిపోతాయి.

ప్రధానంగా మహిళలకు ఇలా నీటిని తాగడం ఎంతో మేలు చేస్తుంది.

## అజీర్ణం, గ్యాస్ సమస్యలకు చెక్ పెట్టండిలా..!

ఆహారం తిన్న వెంటనే కడుపులో ఇబ్బందిగా ఉందా? అంతకు ముందు తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవలేదా? వెంటనే ఓ టాబ్లెట్ వేసుకున్నారా? అయితే ఆగండి, ఎందుకంటే టాబ్లెట్ కాకుండా పూర్తి సహజ సిద్ధమైన పదార్థాలను తీసుకుంటూ అజీర్ణాన్ని, అసిడిటీని ఎలా తగ్గించుకోవచ్చో ఇప్పుడు చూద్దాం.

1. కేవలం ఒక 5, 6 తులసి ఆకులను తీసుకుని వాటిని బాగా నమలండి. ఇవి కడుపులో ఏర్పడే ఇబ్బందులను, అజీర్ణాన్ని, గ్యాస్ సమస్యలను తొలగిస్తాయి. జీర్ణక్రియ సాఫీగా జరిగేలా చూస్తాయి. తులసి ఆకుల్లో యాంటీ అల్సర్ గుణాలు ఉన్నాయి. ఇవి గ్యాస్ వల్ల వచ్చే సైడ్ ఎఫెక్ట్‌లను తగ్గిస్తాయి.

2. కొన్ని పుదీనా ఆకులను తీసుకుని నమిలినా, వాటిని మరిగించి తయారు చేసిన ద్రవాన్ని తాగినా జీర్ణ సంబంధ సమస్యలు తొలగిపోతాయి. పొట్టలో చల్లదనాన్ని పెంచడంలో పుదీనా బాగా ఉపయోగపడుతుంది. కడుపునొప్పి కూడా తగ్గుతుంది.

3. కరివేపాకుల్లో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. 2, 3 కరివేపాలకు బాగా నమిలితే జీర్ణ ప్రక్రియ మెరుగు పడుతుంది. కడుపులో ఏర్పడే ఇబ్బందులన్నీ తొలగిపోతాయి.

4. ఆహారం ఎక్కువగా తిన్నారా? అయితే కొన్ని తమలపాకులను నమలండి. ఇవి జీర్ణప్రక్రియను వేగవంతం చేసే ఎంజైమ్‌లను ఎక్కువగా విడుదల చేస్తాయి. దీని వల్ల తిన్న ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. గ్యాస్ వంటి సమస్యలు తలెత్తవు.

5. వాము ఆకులను నమిలినా జీర్ణ సమస్యల నుంచి బయట పడవచ్చు. గ్యాస్ట్రిక్ జ్యూస్‌లను విడుదల చేయడంలో వాము ఆకు ఉపయోగపడుతుంది. వికారం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలకు వాము ఆకు చక్కగా పనిచేస్తుంది.

# దివ్యౌషధం.. చెరుకు రసం

## -చెరుకులో పుష్కలంగా పోషకాలు
## -శక్తినివ్వడంతోపాటు చల్లదనం ఇస్తుంది
## -సులువుగా జీర్ణక్రియ
## -నిత్యం గ్లాసు రసం తాగితే ఎంతో మేలు



కల్తీ లేకుండా స్వచ్ఛమైన పానీయాల్లో కొబ్బరి బోండం ఒకటి కాగా.. రెండోది చెరుకు రసం. అనాదిగా వస్తున్న చెరుకు రసాన్ని అన్ని కాలాల్లో తయారు చేసి విక్రయిస్తుంటారు. ప్రధానంగా వేసవిలో దీని విక్రయాలు జోరుగా సాగుతుంటాయి. ప్రస్తుతం పల్లె, పట్టణం తేడా లేకుండా చెరుకు రసాన్ని విక్రయిస్తున్నారు. ధర అందుబాటులో ఉండి, ఆరోగ్యాన్ని ఇచ్చే చెరుకు రసంలో పోషకా పుష్కలంగా ఉన్నాయి. మండుటెండల నుంచి ఉపశమనం పొందేందుకు ఎంతో ఉపయోగపడుతుంది.

**ఉపయోగాలు ..**

-చెరుకు రసంతో అలసట తీరడమే కాకుండా మూత్ర సమస్యను నివారిస్తుంది.

-రక్తంలో చక్కర శాతం తగ్గి..కళ్లు తిరుగుతున్నట్లు అనిపించినప్పుడు చెరుకు రసం తాగితే ఉపశమనం పొందవచ్చు.

-ప్రతి నిత్యం గ్లాసు రసం తాగితే ఆరోగ్యానికి చాలా మంచిది.

-ఇందులో కొద్దిగా నిమ్మరసం కలిపి తాగితే జీర్ణశక్తి సులువుగా అవుతుంది.

-ఇందులో ఉత్తమ రకం లోహం లభ్యమవుతుంది. అది త్వరగా రక్తంలో కలిసిపోయి రక్తహీనతను దూరం చేస్తుంది.

-చెరుకు రసాన్ని మరిగించి తాగినట్లయితే మలబద్ధకం ఉండదు.

-చెరుకు రసంలో అల్లం కలిపి తాగితే గొంతు గరగర నుంచి ఉపశమనం పొందవచ్చు.

-పచ్చకామెర్ల వ్యాధిగ్రస్తులు ఈ రసం తాగితే ఎంతో మేలు. కామెర్లను చాలావరకు కంట్రోల్ చేస్తుంది.

-ఇందులో విటమిన్ బి ఉన్నందున దీన్ని సర్వశ్రేష్టమైన సర్వ్ టానిక్ అని అంటారు.

-వాంతులు జరిగినప్పుడు దీన్ని తాగితే సమస్యను నివారిస్తుంది.

# సుఖవంతమైన నిద్రతో ఆరోగ్యం



నిద్ర సుఖమెరగదు. ఎక్కడ పడుకుంటే ఏం అనుకునే వాళ్ళ సంఖ్యం ఎక్కువే కానీ ఎలా పడితే అలా పడుకుంటే ఉన్న నిద్ర కాస్త ఎగిరిపోతుంది. పరిసరాలను మైమరచి కునుకు తీయాలంటే మెత్తని పరుపు ఉండాల్సిందే. ఆదమరచి నిదుర పోవడంలో ఉండే ఆనందం అంతా ఇంతా కాదు. పానుపు మెత్తగా ఉండే సౌకర్యంగా ఉంటే ఇక మీ ఇంట్లో టీవీ చుట్టూ ఎవరూ చేరరు. అంతా మంచంమీదే కబుర్లు చెప్పుకుంటారు.

అంత మహిమ గల పరుపులు ఏమున్నాయనేగా మీ సందేహం! దూది పరుపులు, పీచు పరుపుల స్థానానే ఇప్పుడు మార్కెట్‌లో టెక్నాలజీ పరుపులు సిద్ధమై వూరిస్తున్నాయి. పడుకోగానే మెత్తగా కూరుకుపోయే మెమెరీ ఫోమ్ పరుపులొచ్చాయి. మేఘాలలో తేలిపోతున్న అనుభూతినిచ్చే లాటెక్స్ పరుపులున్నాయి. ఎలా కావాలంటే అలా మనల్ని ఒదిగిపోయేలా చేసే ఎలక్ట్రిక్ పరుపులొచ్చాయి. నిజంగానే గాలిలో తేలేలా చేసే గాలి పరుపులూ ఉన్నాయి.

**మీరు మెచ్చేట్లు..**

మీకు ఎలాకావాలంటే అలా ఒదిగిపోయే పరుపు కావాలంటే మెమొరీ ఫోమ్‌ని ఎంచుకోవాల్సింది. మీ బరువు ఆకారాన్ని బట్టి పరుపు దానంతట అదే అడ్జెస్ట్ అవుతుంది. అంతేకాకుండా ఇది ఉష్ణోగ్రతకు అనుగుణంగా మార్పులు చెందుతుంది. ఎక్కువ ఉష్ణోగ్రత వద్ద సాఫ్ట్‌గాను తక్కువ ఉష్ణోగ్రత వద్ద గట్టిగాను మారుతూ ఉంటుంది. అంటే మీ బాడీ టెంపరేచర్, మీ శరీరాకృతి, బరువులను బట్టి మీకు సౌకర్యంగా తన రూపును మార్చుకుంటుంది. ఇది నిజంగా ఒక అద్భుత సృష్టి అనే చెప్పాలి.

దీనివల్ల చాలా లాభాలు కూడా ఉన్నాయి.ఈ ఫోమ్ బెడ్ మీద ఎంత మంది పడుకున్నా అందరికీ కమ్‌ఫర్ట్‌గా ఉంటుంది. సాధారణంగా భార్యాభర్తలు పడుకున్నపుడు ఇద్దరి బరువూ ఒకేలా ఉండదు కనుక ఇద్దరిలో ఎవరో ఒకరు కదులుతూనే ఉంటారు. ఇది మరొకరికి విసుగ్గా ఉంటుంది. ఈ మెమొరీ బెడ్ పై పడుకుంటే ఈ సమస్యలే ఉండవు. ఎందుకంటే ఎవరి బరువుకు తగ్గట్టు వారి ఆకృతి ఏర్పడిపోతుంది కనుక. చాలా మంది నిద్దర్లో మెడ పట్టేసింది, నడుం పట్టేసిందని అంటుం టారు. కాని ఈ ఫోమ్ మీ మెడ, నడుంనొప్పులను ఇట్టే తీసేస్తుంది.వెన్నుముకకు మంచిది. మొత్తానికి ఇది మీ తలనుండి కాళ్ళ వరుకు ఎంతో సపోర్టింగ్‌గా ఉం టుంది. ఇన్ని సౌకర్యాలు ఉన్న ఈ బెడ్ చాలా ఖరీదేమో అనుకోకండి. సామాన్యులకు కూడా దీని ధర అందుబాటులోనే ఉంది.

మీ వెంటే

మూవింగ్ బెడ్‌పైపై పడుకుంటే బంతిలా ఎగురుతారు.దీనిలో స్ప్రింగ్ లు ఉండవు కాని బౌన్స్ అవుతారు. దీనిలో ఎక్కువ పొరలు ఉండడం వలనే ఇది ఇంత మెత్తగా ఉండడానికి కారణం.గదిలోని ఉష్ణోగ్రతను బట్టి దాని తత్వాన్ని మార్చుకుంటుంది.ఇది చాలా తేలికగా ఉండడం వలన ఎక్కడికె%నా తీసుకువేళ్ళే అవకాశం ఉంటుంది. నిద్రలేమితో బాధపడుతున్న వారికిది సరైన మందు. డాక్టర్లు కూడా వీటినే వాడమని చెబుతున్నారు.

ఎయిర్ బెడ్

ఒకసారి ఈ బెడ్‌పై పడుకుంటే మరే బెడ్‌పై పడుకోడానిక ఇష్టపడరు. ఈ బెడ్ మొత్తం ఖరీదైన యాంటీ మైక్రో బయల్ కాటన్‌తో కప్ప బడి ఉంటుంది. దీని అడుగు భాగంలో గ్రిప్‌టైట్ నాన్ స్లిప్ అమర్చి ఉంటుంది. బెడ్‌ని శుభ్రం చేసుకునేటప్పుడు ఈ కవర్‌ను తీసేయొచ్చు. ఇది గాలితో నిండి ఉండేది కనుక గదిలో ఎక్కడ కావాలంటే అక్కడ సులువుగా దీనిని పెట్టుకోవచ్చు. ఈ బెడ్ పై మీరు ఎలా పడుకోవలనుకుంటే అలా మీకు అనుగుణంగా ఉంటుంది. మెడ, నడుము నొప్పులకు ఇక టాటా చెప్పేయొచ్చు.

సొంతింటి మసాజ్

దీని పేరు కంట్రోల్ బెడ్. ఇది మీ తల నుండి కాలి వరుకు మీకు ఎన్ని వందల రకాల మలుపులు తిప్పాలనుకుంటే అన్ని రకాల ఆకారాలలో పెట్టుకోవచ్చు. ఇదంతా ఒక చిన్న కంట్రోల్‌తో సాధ్యం. మీబెడ్‌కి ఒక సందేశం ఇచ్చిశరీరానికి మసాజ్ చేయిం చుకోవచ్చు. వైర్‌లెస్ చేతి రిమోట్ ద్వారా ఈ సందేశాలన్నీ ఇవ్వొచ్చు. ఈ ఎలక్ట్రికల్ సామగ్రి అంతా బెడ్ అడుగు భాగంలో అమర్చబడి ఉంటుంది. దీనికి ఉండే వీల్స్ ద్వారా బెడ్‌ని ఎక్కడకావలంటే అక్కడికి జరుపుకుని వీల్స్‌ని లాక్ చేసుకునే విధంగా తయారుచేశారు. శరీరంలో ఏ భాగానికైనా సమస్య ఉన్నపుడు ఆ భాగానికి మసాజ్ చేయించుకునే విధంగా దీన్ని ఎడ్జస్ట్ చేసుకోవచ్చు. డాక్టర్లు కూ డా ఈ అడ్జస్టబుల్ బెడ్‌లనే ఎక్కువగా సిఫార్సు చేస్తున్నారు.

# కిడ్నీలు ఫెయిలైతే?

మన శరీరంలో అతిముఖ్యమైన అవయవాలలో కిడ్నీలు (మూత్రపిండాలు) జీవనక్రియల్లో ప్రధాన పాత్ర పోషిస్తాయి. మనం తీసుకునే ఆహారపు అలవాట్లు, ఇతర్రతా కారణాల వల్ల కిడ్నీ సంబంధ సమస్యలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. ప్రతి యేటా 17శాతం కిడ్నీ సంబంధ సమస్యలు పెరుగుతున్నట్లు అంచనా.

**యురినరీ ఇన్‌ఫెక్షన్......**

మూత్రం పోసే టప్పుడు మంటగా ఉండటం, మాటి మాటికి యూరిన్ రావడం, బొడ్డు కిందభాగంలో నొప్పి, జ్వరం రావడం యురినరీ ఇన్‌ఫెక్షన్ ముఖ్యలక్షణాలు. దీన్ని మందులతో పూర్తిగా నయం చేయవచ్చు. ముఖ్యంగా పిల్లలలో దీనికి చికిత్స ఇస్తున్నప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు పాటించడం అవసరం. చికిత్స ఇవ్వడం ఆలస్యం చేసినా, సరైన చికిత్స ఇవ్వకపోయినా కిడ్నీలు దెబ్బతినే అవకాశముంది.

**డయాలసిస్......**

శరీరంలో రెండు కిడ్నీలు పాడైపోయినప్పుడు శరీరంలో అనవసరమైన, విసర్జించబడిన పదార్థాలు, నీటి పరిణామము ఎక్కువగా ఉన్నప్పుడు వాటిని బయటకు పంపించే ప్రక్రియను డయాలసిస్ అంటారు.

**మిషన్ ద్వారా రక్తాన్ని శుద్ధి చేయడం (హిమోడయాలసిస్).....**

ఈ పద్ధతిలో హీమోడయాలసిస్ అనే మిషన్ సాయంతో కృత్రిమ కిడ్నీ (డయలైజర్)లో రక్తాన్ని శుద్ధి చేస్తారు. మిషన్ సాయంతో రక్తాన్ని శుభ్రపర్చి తిరిగి శరీరంలోకి పంపుతుంటారు. రోగి ఆరోగ్యకరంగా ఉండటానికి వారానికి రెండు లేక మూడు సార్లు డయాలసిస్ చేయాల్సి ఉంటుంది.

హీమోడయాలసిస్ చేసుకునే సమయంలో మంచంపై ఉండగానే రోగి ఆహారం తీసుకోవడం, టీవి చూడటం వంటి పనులు చేసుకోవచ్చు. ప్రతి సారి డయాలసిస్ చేసుకునేందుకు 4గంటల సమయం పడుతుంది.

ప్రతీ సంవత్సరం మార్చి-10న వరల్డ్ కిడ్నీడేను జరుపుకుంటాం. ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్యసంస్థ పిల్లల్లో కిడ్నీ సంబంధ సమస్యలు - ప్రజల్లో అవగాహన'' అనే అంశాన్ని థీంగా ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల మంది కిడ్నీ సంబంధ వ్యాధులతో బాధపడుతున్నారు. వీరిలో చిన్నపిల్లలు కూడా ఉన్నారు. పిల్లల్లో పుట్టుకతో వచ్చే కిడ్నీ సంబంధ సమస్యలు, ఇతర కిడ్నీ సంబంధ సమస్యలను మొదట్లోనే గుర్తిస్తే చికిత్సను అందించడంతో వారు ఆరోగ్యకరమైన జీవితం గడిపేందుకు అవకాశముంటుంది. పిల్లల్లో కిడ్నీ సంబంధ అనారోగ్యాలు వివిధ మార్గాల్లో ప్రభావితం చేస్తాయి. సాధారణ ఇబ్బందుల నుంచి మొదులుకొని ప్రాణహాని వరకు దారితీయవచ్చు.

చిక్కుడు గింజ ఆకారంలో ఉండే రెండు మూత్రపిండాలు ఉంటాయి. ఇవి కడుపులో వెనుక భాగంలో వెన్నెముకకు ఇరువైపులా ఛాతికి కింది భాగంలో ఎముకల మధ్య సురక్షితంగా ఇమిడి ఉంటాయి. ప్రతీ వ్యక్తిలో కిడ్నీ సాధారణంగా 10సెంటీమీటర్ల పొడవు, 5సెంటీమీటర్ల వెడల్పు ఉంటుంది. దీని బరువు 150 నుంచి 170 గ్రాముల వరకు ఉంటుంది. కిడ్నీలు శరీరంలోని రక్తన్ని శుద్ధిచేసి వ్యర్థాలను మూత్రవిసర్జన ద్వారా బయటకు పంపుతుంది. వీటితో పాటు శరీరంలో నీటిసమతుల్యత, బ్లడ్ ప్రెషర్, రక్తపు గడ్డలు, కాల్షియం నియంత్రణ చేస్తుంది. మనశరీరంలో ప్రతి రెండు నిమిషాలకు రెండు కిడ్నీలలో 1200 మి.లీ. రక్తం శుభ్రమవుతుంది. 24 గంటల్లో సుమారు 1700 వందల లీటర్ల రక్తాన్ని శుద్ధి చేస్తుంది.

# గీతంలో డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి 85వ జయంతి



సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్) :** గీతం విద్యా సంస్థల వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ విద్యావేత్త, పార్లమెంట్ మాజీ సభ్యుడు స్వర్గీయ డాక్టర్ ఎమ్.వి.వి. ఎస్.మూర్తి 85వ జయంతిని సోమవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. విశ్వవిద్యాలయం ఆవరణలోని డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్ మూర్తి విగ్రహం స్మృతివనం వద్ద గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎమ్.గంగాధర రావు, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం, గీతం కార్యదర్శి ఎమ్.భరద్వాజ్, ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జయశంకర్‌వారియర్, కేంపస్ లైఫ్ ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, జిమ్‌సర్ ప్రో వైస్ ఛాన్సలర్ బి.గీతాంజలి, లా కళాశాల డీన్ అనితారావు, గీతం మేనేజ్‌మెంట్ డీన్ అమిత్‌భద్ర, ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ విజయశేఖర్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వేధవతి, గీతం దంత వైద్య కళాశాల మరియు ఆసుపత్రి ప్రిన్సిపాల్ డాక్టర్ సీతారామరాజు, వివిధ కళాశాలల డైరక్టర్లు, బోధన, బోధనేతర సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ స్వర్గీయ డాక్టర్ ఎమ్.వి.వివిఎస్.మూర్తి గీతం వంటి విద్యాసంస్థను ఉన్నత సరస్వతీ పీఠంగా తీర్చిదిద్దారని విశాఖ, హైదరాబాద్, బెంగళూరు గీతం ప్రాంగణాలలో ఉన్నత విద్య అభ్యసించిన వేలాది మంది విద్యార్థులు దేశ, విదేశాలలో ఉన్నత స్థానాలలో ఉన్నారని పేర్కొన్నారు.

స్వర్గీయ డాక్టర్ మూర్తి ఆశయ సాధనకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.

# పర్యావరణహితంగా నడచుకోవాలి



ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** పర్యావరణహితంగా ప్రజలు నడచుకోవాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం తన కార్యాలయంలో ఇంటర్నేషనల్ ప్లాస్టిక్ ఫ్రీ బ్యాగ్ డే ని పురస్కరించుకుని ప్రత్యేక పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. 'సే నో టు సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్-బ్రింగ్ యువర్ ఓన్ బ్యాగ్-గ్రో గ్రీన్ బ్యాగ్స్' అనే నినాదంతో తయారు చేసిన పోస్టర్లను ఆవిష్కరించారు. ప్రతీ విద్యార్థి చక్కని సందేశాన్ని సమాజంలోనికి తీసుకువెళ్లే దిశగా ఆచార్యులు కృషిచేయాలన్నారు. విద్యవిభాగాధిపతి ఆచార్య టి.షారోన్ రాజు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్లాస్టిక్‌పై నిషేదం విధించడం జరుగుతోందన్నారు. దీనిలో భాగంగా రాష్ట్రంలో సైతం సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌ని నిషేదించారని, దీనికి ప్రజలంతా పాటించాలన్నారు. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వలన కలిగే నష్టాలను గుర్తించాలని, భవిష్యత్ తరాలు పర్యావరణ పరిరక్షణలో భాగం కావాలిన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ డాక్టర్ బి.ప్రవీణ, డాక్టర్ వి.వి.వి ప్రకాష్, డాక్టర్ కె.రాము, డాక్టర్ రాజు, హేమలత తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య నియంత్రణకు సహకరించండి

## జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** విశాఖను కాలుష్య నియంత్రణకు, పర్యావరణ పరిరక్షణకు అందరి సహకారం అవసరమని జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. సోమవారం ఆయన విధి నిర్వహణలో భాగంగా కాలుష్య నియంత్రణనకు తమ క్యాంపు కార్యాలయం నుండి జివిఎంసి ప్రధాన కార్యాలయానికి సైకిల్ పై చేరుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరిగిపోతున్న దృష్ట్యా, కాలుష్య నివారణ, పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని నగర పౌరులకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల ఉద్యోగులు, నగర ప్రజలు, వివిధ వ్యాపార సంస్థలు, విద్యాసంస్థల యాజమాన్యం తదితరులు కాలుష్య నియంత్రణకు సహకరించి వారంలో ఒక్క రోజు ప్రజారవాణాను ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు. కాలుష్య నియంత్రణకు ప్రతి సోమవారం తనతో పాటు జివిఎంసి ఉద్యోగులు తమ వాహనాలను వదిలి ప్రజారవాణా వ్యవస్థను ఉపయోగిస్తున్నారని తెలిపారు.

# అప్పన్నకు చివరి విడత చందన సమర్పణ

## పౌర్ణమి ప్రదిక్షణలు చేసిన భక్తులు



సింహాచలం : శ్రీ సింహాద్రి నాధునికి ఆషాడ శుద్ధ పౌర్ణమితో చివరి విడత చందన సమర్పణ అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించారు. చందన సమర్పణలో భాగంగా స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రత్యేకపూజలు అనంతరం భాండాగారంలో ముందుగా సిద్దంచేసిన సుగంధ ద్రవ్య వన మూలిక మిళితమైన మూడుమనుగుల చందనాన్ని స్వామికి చివరి విడత సమర్పణగా పూతపూయగా మొత్తం నాలుగు దఫాలుగా 12 మణుగుల చందనంతో స్వామికి నేటితో పూర్తి చందన రూపునిగా నిండు రూపంతో ఇకపై భక్తులకు దర్శనభాగ్యం కల్పించనున్నారు. చందన సమర్పణ అనంతరం ప్రత్యేకార్చనలు జరిపిన అనంతరం ఉదయం 6 గం లకు భక్తులకు దర్శనం కల్పించారు .

పౌర్ణమి పురష్కరించుకొని ఆలయ ప్రదిక్షణకు భక్తులు వేకువజామునుంచే భారీ ఎత్తున పాల్గొని ప్రదిక్షణలు చేశారు ప్రదిక్షణలు చేయు భక్తులు కొరకు దేవస్థానం వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు




# వైఎస్ఆర్ పేరిట బాక్సింగ్ పోటీలు భేష్

## - వైసీపీ జిల్లా అధ్యక్షుడు రమేష్ బాబు



మద్దిలపాలెం (విజయభాను న్యూస్): దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి పేరిట బాక్సింగ్ పోటీలు నిర్వహించడం అభినందనీయం అని వైసీపీ విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు పేర్కొన్నారు. మద్దిలపాలెంలో గల వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పదవ వై ఎస్ ఆర్ కప్ - 2023 జిల్లా స్థాయి సీనియర్స్ మేన్ అండ్ ఉమెన్ బాక్సింగ్ పోటీలు పోస్టర్ ను సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ గత పదేళ్లుగా పోటీలు నిర్వహించడం హర్షణీయం అన్నారు. వైఎస్ఆర్ పై అభిమానం తో మారుతి ప్రసాద్ ఈ పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ పోటీలకు టీటీడీ చైర్మన్ వై వీ సుబ్బారెడ్డి, మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్, రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ ప్రతినిధి హీరో సుమన్ తదితర ప్రముఖులు రోజుకు ఒక అతిథి పాల్గొంటారని తెలిపారు. వైఎస్ఆర్ జయంతి సందర్భంగా బాక్సింగ్ పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది అన్నారు. మారుతి బాక్సింగ్ క్లబ్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్ మాట్లాడుతూ మధుర వాడలో పదేళ్లుగా తమ క్లబ్ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరుగు తున్నాయి అన్నారు. కాగా 2007 నుంచి పోటీలు ప్రారంభించాము అని గుర్తు చేశారు. జూలై 7 నుండి 9వ తేదీ వరకు చంద్రంపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ వేదికగా మూడు రోజులపాటు పోటీలు జరుగుతాయన్నారు. 7వ తేదీ స్థానిక ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ పోటీలను ప్రారంభిస్తారని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో టైక్వాండో కోచ్ ఆనంద్, విశాఖ బాక్సింగ్ అసోసియేషన్ సభ్యులు డీ.రామకృష్ణా రెడ్డి, మారుతి బాక్సింగ్ క్లబ్, సభ్యులు వైసిపి నాయకులు పసుపులేటి గోపి, బంగారు ప్రకాష్,అప్పన్న వైసీపీ నాయకులు కొల్లి సింహాచలం, రవిరెడ్డి, ఉమా మహేశ్వర రావు, పీలా వెంకట లక్ష్మి, యువశ్రీ,కృపా జ్యోతి,చొక్కర శేఖర్, రాధ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ శారదా పీఠాధిపతుల చాతుర్మాస్య దీక్ష ప్రారంభం



రిషికేష్, (విజయభాను న్యూస్) : విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాముల చాతుర్మాస్య దీక్ష ప్రారంభమైంది. గురు పూజా మహోత్సవం సందర్భంగా వ్యాస పూజ నిర్వహించి దీక్షకు శ్రీకారం చుట్టారు. రిషికేష్ లోని విశాఖ శారదాపీఠం ఆశ్రమం ఈ కార్యక్రమానికి వేదికగా నిలిచింది. ఉదయం గంగానదీ తీరంలో విశేష పూజలు నిర్వహించారు. భక్తులతో కలిసి పవిత్ర స్నానం ఆచరించారు. ఆ తర్వాత గోమాతను ప్రత్యేకంగా పూజిం చారు. దీక్ష నిర్విఘ్నంగా కొనసాగేందుకు అఘోర మంత్ర సహిత గణపతి హెరీమాన్ని నిర్వహించారు. వ్యాస పూజలో దక్షిణామూర్తి స్తోత్రాన్ని స్వరూపానందేంద్ర స్వామి స్వయంగా పఠిస్తూ భక్తులతో చెప్పించారు. వ్యాస పూజలో భాగంగా కలశాలకు 11 సార్లు సాష్టాంగ నమస్కారములు సమర్పించారు. ఈ పూజలో శ్రీకృష్ణుడు, వ్యాసుడు, దక్షిణామూర్తి సహా 45 మంది గురువులను ఆరాధించారు. దీక్ష చేపట్టిన అనంతరం భక్తులకు తీర్థం అందజేసారు. పీఠం దుశ్శాలువతో సత్కరించి ఆశీస్సులు అందించారు. అనంతపురం జిల్లా తాడిపత్రి సమీప ముచ్చుకూట రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ ప్రతినిధులు తమ ఆలయాన్ని పీఠ పాలిత ఆలయంగా ప్రకటిస్తూ స్వరూపానందేంద్ర స్వామివారికి అప్పగించారు. చాతుర్మాస్య దీక్ష అంకురార్పణ కార్యక్రమానికి తెలంగాణ కంపెనీస్ లా ట్రిబ్యునల్ మేజిస్ట్రేట్ బద్రినాథ్ దంపతులు, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, ఢిల్లీ కేడర్ ఐపీఎస్ అధికారి రామ్ గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. విశాఖ శారదా పీఠాధిపతుల చాతుర్మాస్య దీక్ష సెప్టెంబరు 29వ తేదీ వరకు కొనసాగుతుంది. అప్పటివరకు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర రిషికేష్ లోనే ఉంటారు. అక్టోబరు మొదటి వారంలో తిరిగి విశాఖకు చేరుకుంటారు.







# శరద్ పవార్ కీలక నిర్ణయం.. తిరుగుబాటు చేసినవారిపై వేటు..

ముంబై: మహారాష్ట్రలో ఎన్సీపీ నేత అజిత్ పవార్ షిండే ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన క్షణం నుండి అగ్గి మీద గుగ్గిలమవుతూ వేగంగా పావులు కదుపుతున్నారు ఎన్సీపీ జాతీయ అధ్యక్షుడు శరద్ పవార్. ఇందులో భాగంగా అజిత్ పవార్ కు తిరుగుబాటులో సహకరించి, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు ప్రఫుల్ పటేల్, సునీల్ తాత్కారేలపై వేటు వేస్తున్నట్లు ప్రకటించారు. అజిత్ పవార్ బీజేపీ-శివసేన ప్రభుత్వంలో చేరి మహారాష్ట్ర రాజకీయాలను వేడెక్కించారు.

తమతో ఉంటూనే తమకు వెన్నుపోటు పొడిచిన వారిని విడిచిపెట్టనని, పార్టీని పునర్నిర్మించుకుంటానని ఇదివరకే ప్రకటించిన శరద్ పవార్ కార్యాచరణ మొదలుపెట్టారు. మొదటిగా పార్టీ విధానాలకు వ్యతిరేకంగా నడుచుకున్న 9 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాల్సిందిగా స్పీకర్ నర్వేకర్ ను కోరారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⁎ Phone : 2564353, Fax : 0891-2569004 ⁎ e-mail: vijayabhanudaily@gmail.com